## నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధనలు పాటించాలి




2 లో


# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 24 | జనవరి | 2025 | పేజీలు : 22




## ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు

# నిరంతర ప్రక్రియ



అర్హులు ఎవరు అధైర్య పడొద్దు...

మంచిని తన ఖాతాలో చెడును మంది ఖాతాలో వేయడం బిఆర్ఎస్ పార్టీ నేతలకు అలవాటు

మంత్రి సీతక్క వెల్లడి

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 23 (మేజర్ న్యూస్): రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు నిరంతర ప్రక్రియ అని, అర్హులు ఎవరు అధైర్య పడవద్దని సీతక్క అన్నారు. కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క మీడియాతో

మిగతా 2లో..



## రసాభసగా

# గ్రామసభ

మరణించిన వ్యక్తులకు ఆత్మీయ భరోసాలో చోటు..!!

ఆత్మీయ భరోసా పై నిలదీసిన ప్రజలు

వంద రోజులు పనిచేసిన ఆత్మీయ భరోసాకు నోచుకోలేమా

ప్రజల ఆందోళన, శాపనార్థాలతో అట్టుడికిన గ్రామసభ

5 లో

## వరంగల్ (తూర్పు) నియోజకవర్గ

# సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

నియోజకవర్గం లోని డివిజన్ లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



2 లో

## తెలంగాణ లో బీఆర్ఎస్, బీజేపి చాప్టర్ క్లోజ్

గ్రామ సభలో గొడవలు చేసేది బీఆర్ఎస్ నాయకులే

అబద్దాలతో ప్రజలను రెచ్చగొట్టే వెదవలను కట్టేసి కొట్టండి

బీఆర్ఎస్ పార్టీలో మిగిలిన నలుగురు ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

2 లో



లిస్టులో పేరు లేదని పురుగుల మందు తాగిన గ్రామస్థుడు

3లో..





## నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధనలు పాటించాలి

వరంగల్ ,జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: నో హెల్మెట్ నో పెట్రోల్ అనే నిబంధనలు పెట్రోల్ బంక్ యజమానులు పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2025 పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిసిపి రవీందర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి ,డిసి ఎస్ ఓ కిష్టయ్య గార్లతో పాటు పెట్రోల్ బంక్ యజమానుల తో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నో హెల్మెట్ – నో పెట్రోల్ అనే నిబంధనలు పెట్రోల్ బంక్ యజమానులు పాటించాలని అన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు ట్రాఫిక్ నిబంధనల బోర్డులను ప్రదర్శించి వాహనదారులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆర్టీఏ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలను అరికట్టాల్సిందిగా ప్రజలకు అవేర్నెస్ కల్పించాలని ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. రోడ్డు రవాణా సంస్థ ప్రజల అవేర్నెస్ కల్పించాలని తెలిపారు.వారు ప్రతి వాహన శోధకులకు హెల్మెట్ , సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని రోడ్డు దాటడానికి సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడప కూడదు, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడ పరాదని, అతివేగం ప్రమాదకరం , నిర్లక్ష్యం ఓవర్టేక్ చేయరాదు అనే స్లొగన్స్ ను అడుగడుగునా ఏర్పాటు చేసేలా రోడ్డు మూల మలుపులకు జాగ్రత్తగా వెళ్లవలసిందిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్టీఏ అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు డ్రైవింగ్ పైన అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఆర్టీఏ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు పెట్రోల్ బంక్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ పెట్రోల్ బంక్ డీలర్లు, పౌర సరఫర అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ లో బీఆర్ఎస్, బీజేపి చాప్టర్ క్లోజ్



హనమకొండ ప్రతినిధి, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపి చాప్ట ర్ క్లోజ్ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సభల్లో గొడవలు చేసేది బీఆర్ఎస్ నాయకుల తొత్తులు మాత్రమేనని పేర్కొన్నారు. పేదలను అయోమయానికి గురి చేసి పబ్బం గడుపుతున్నారని హద్దు మీరి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిం చారు. బీఆర్ఎస్ పార్టీలో మిగిలిన నలుగురు మా ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని , బావా బామ్మర్ధులు ఇద్దరు తలుపులు పెట్టకొని ఇంట్లో కూర్చోవాల్సిందేనని ఎద్దేవ చేశారు. దున్నపోతుల్లా తిని బలిసిన నేతలు ఇప్పుడు లొల్లి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ హయంలో జరిగిన అక్రమాలు మా ప్రభుత్వం జరగవన్నారు. కాంగ్రెస్ మంచి పేరు వస్తుంటే గులాబీ పార్టీ ఓర్చుకోవట్లేదని చెప్పారు. నాలుగు రోజులు అలస్యమైనా అసలైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్దిదారులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. అర్హులను ఎంపిక చేసేందుకే గ్రామ సభలని పేర్కొన్నారు. ప్లాన్ ప్రకారం గ్రామ సభలను అడ్డుకునే పనిలో గులాబి శ్రేణులు ఉన్నారని, పేదల ప్రజల కోసం రేషన్ కార్డులు, ఇండ్లు , పెన్షన్లు ఇస్తునట్లు తెలిపారు. జనవరి 25 నుండి మా పథకాలు అర్హులకు అందుతాయన్నారు. అబద్దాలతో ప్రజలను రెచ్చగొట్టే వెదవలను కట్టేసి కొట్టండి అని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సమావేశంలో నగర మేయ ర్ గుండు సుధారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ , ఈవి శ్రీనివాస్ రావు, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ (తూర్పు) నియోజకవర్గ

# సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



వరంగల్ ప్రతినిధి, జనవరి 23 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ (తూర్పు) నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం నియోజక వర్గ పరిధి లోని 22 వ డివిజన్ మర్రి వెంకటయ్య కాలనీ లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఏం ఏ )నిధులు రూ.2 కోట్ల 60 లక్షల తో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల తో చేపట్టనున్న సి సి రోడ్ లు డ్రైనేజీ పనులకు 35 వ డివిజన్ లోని ఏ సి నగర్ లో ప్యాకేజీ – 7 లో భాగం గా స్మార్ట్ సిటీ నిధులు రూ.2 కోట్ల 90 లక్షల వ్యయంతో ప్యాకేజీ – 7 లో భాగం గా నిర్మించే సి సి రోడ్డు పనులను అదే డివిజన్ లో రూ 30 లక్షల బల్దియా సాధారణ నిధులతో నిర్మించే అంతర్గత రహదారుల పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పనులు కేటాయించి నిధులు మంజూరు చేయక పోవడం వల్ల కాంట్రాక్టర్లు వివిధ అభివృద్ధి పనులకు టెండర్లు వేయడానికి ముందుకు వచ్చే పరిస్థితి లేదని, ప్రజల అవసరాలు సమస్యలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలం వస్తే పనులు చేపట్టే పరిస్థితి ఉండదని, ఇందుకోసం కాంట్రాక్టర్లను ఒప్పించి మెప్పించి శంకుస్థాపనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పనులు జరిగితేనే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి నగర పర్యటనకు విచ్చేసిన క్రమం లో నగరానికి నిధుల వరాల జల్లులు ప్రకటించారని అట్టి పనులకు డిపిఆర్ లు తయారు చేసి ముందుకు వెల్లుతున్నామని చెప్పారు. కార్పొరేషన్ లో నిధుల కొరత వల్ల బిల్లుల చెల్లింపులు జరగక కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులు చేయడం లేదని గుర్తించి పెండింగ్ బిల్లుల చెల్లింపు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నగరానికి ప్రత్యేకంగా రూ.187 కోట్లను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఇక ముందు నుండి అభివృద్ధి పనులలో వేగం పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతం శంకుస్థాపనలు నిర్వహిస్తున్న తరుణం లో ఆయా కాలనీవాసులు కొన్ని కొత్త పనులకు విజ్ఞప్తులు చేస్తున్నారని ఎప్పటికప్పుడు వాటిని అధికారులు నమోదు చెసుకుంటున్నారని, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుక రావాలని తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని, తనతోపాటు మేయర్ కమిషనర్ లు కార్పొరేటర్ల యొక్క సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నామని అన్నారు. మర్రి వెంకటయ్య కాలనీలో అభివృద్ధి పనులను శంకుస్థాపనల నేపథ్యంలో పరిసర ప్రాంతాలకు చెందిన ఐదు కాలనీలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు స్థానికంగా ఉన్న డ్రైన్ సమస్యను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే కమిషనర్ కు తెలియజేసి పరిష్కరించాలని కోరడం జరిగిందని అన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం లను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని, రేషన్ కార్డుల అందజేత ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి , కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి సోమిశెట్టి ప్రవీణ్ ,ఈ ఈ శ్రీనివాస్, డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ హరికుమార్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు నిరంతర ప్రక్రియ

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 23 (మేజర్ న్యూస్): రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు నిరంతర ప్రక్రియ అని, అర్హులు ఎవరు పడవద్దని సీతక్క అన్నారు. కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క మీడియాతో చిట్ చాట్ చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ సీఎం వచ్చాక బీసీ కమిషన్ రిపోర్ట్ ఆమోదం, రిపోర్ట్ దాదాపుగా పూర్తి అయిందని అన్నారు. స్కీమ్ లకు అప్లికేషన్లు నిరంతర ప్రక్రియ, ఎవరు ఆదర్య పదొడ్డని అన్నారు. పాలన చేత గాదు అని మా మీద విమర్శలు చేస్తున్నారు, ఉమ్మడి రాష్ట్రంలో, కేంద్రాలో కాంగ్రెస్ పాలించ లేదా అని ప్రశ్నించారు. కెటిఆర్ అందరికి రైతు బంధు ఇవ్వాలని అంటున్నారు, 500 ఎకరాలు ఉన్నోళ్లు కు రైతు బంధు ఇవొద్దు అని మా ప్రభుత్వం అనుకుంటుందని అన్నారు. గ్రామ సభలో ప్రదర్శించే జాబితా మీద ప్రజల అభిప్రాయాలు తీసుకుని లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది, నిజమైన పేద వారికి పథకాలు అందాలన్నారు. అర్హులలో పార్టీ లు చూడటం లేదన్నారు. చాలా కాలం నుండి రేషన్ కార్డ్ లు లేవు, అందుకే ప్రజల్లో కొంత ఆందోళన కనిపిస్తోంది. అర్హులందరికీ అందే వరకు కొనసాగుతూనే ఉంటాయి. నిన్న మొత్తం 3410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి, కేవలం 142 గ్రామాల్లోని ఆందోళనలు జరిగాయని, స్వయంగా టిఆర్ఎస్ పత్రికలోనే అని చెప్పారు. అంటే కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే కొంత గొడవ జరిగింది. అది కూడా టిఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశ పూర్వకంగా చేశారు. అంటే 96 శాతం గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు జరిగినట్టు స్పష్టమవుతుందని అన్నారు. పదేళ్ల తర్వాత గ్రామ సభలు కాబట్టి ప్రజలు సంతోషంగా ఉన్నారు. గ్రామ సభల్లోనే అర్హులని గుర్తించడం జరుగుతుంది. గతంలో ఎంఎల్ఏ లు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవి, ఫామ్ హౌస్ లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు. కానీ మా ప్రజా ప్రభుత్వంలో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ప్రజాస్వామ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని టిఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుందని, గత పాలనలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారు, కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక సామాజిక రాజకీయ కుల సమగ్ర ఇంటిటి సర్వేలో పాల్గొనలేదు. ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందన్నారు. ఎ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నమన్నారు. పది సంవత్సరాల్లో అన్ని సాఫీగా చేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు?వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు ఇచ్చారు. కానీ లెక్కల కష్టాన్ని నమ్ముకున్నా కూలీలకు ఎలాంటి సహాయం చేయలేదు. టిఆర్ఎస్ హయాంలో అద్భుతాలు ఏమి జరగలేదన్నారు. బెలూన్ లాగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒకే సారి అమాంతం పైకి రాలేదు. టిఆర్ఎస్ పాలనకు ముందు కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందలేదా? ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసి , ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ బాటలు వేసింది. మంచి నీ తమ ఖాతాల్లో, చెడును మంది ఖాతాల్లో వేయడం బిఆర్ఎస్ పార్టీ నేతలకు అలవాటేనని ఈ సందర్భంగా అన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి



గీసుగొండ జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని 16వ డివిజన్ కీర్తినగర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.కీర్తి నగర్ బొడ్రాయి వద్ద నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ16 డివిజన్ జనరల్ సెక్రటరీ బొమ్మగాని దిలీప్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో ఎనలేని పోరాటం చేసి,భారతమాత దాస్యశృంఖలాలు తొలగించుటలో ఎన్నోదేశాలు తిరిగి భారత దేశానికి సహాయం చేయడానికి ఒక సైన్యాన్ని తయారు చేసి,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని నిద్రలేకుండా చేసి,గుండెల్లో నిద్రపోయిన సింహం,భారత మాత ముద్దు బిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బొమ్మగాని దిలీప్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన ఇద్దరు వాహనదారులకు సమాజ సేవ శిక్ష

వరంగల్ లీగల్ 23 జనవరి మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన పల్లపు సురేష్, అంజాద్ పాష లకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి గురువారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు గురువారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



రేగొండ, జనవరి 23,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొత్తపల్లి(బి) గ్రామానికి చెందిన ఆకుల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని గురువారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి రవి,ఉమ్మడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి,గ్రామ కమిటీ అధ్యక్షుడు భూతం నర్సయ్య, రామారావు, రమేష్,లింగమూర్తి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లిస్టులో పేరు లేదని పురుగుల మందు తాగిన గ్రామస్థుడు

కన్నాయిగూడెం, జనవరి 23 (మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో గురువారం రోజున నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ లబ్దిదారుల లిస్టులో తన పేరు లేదని కుమ్మరి నాగయ్య అనే వ్యక్తి పురుగుల మందు త్రాగి ఆత్మహత్య యత్నం చేయడం అటు గ్రామస్తులను ఇటు అధికార







యంత్రాంగంను కలవర పాటుకు గురిచేసింది.పూర్తి వివరాల్లోకి వెళ్తే బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి నాగయ్య అనే వ్యక్తి ప్రజాపాలన గ్రామసభకు హాజరై లబ్ధిదారుల లిస్ట్ లో తన పేరు లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అందరూ చూస్తుండగానే పురుగులమందు త్రాగడం జరిగింది. దీంతో గమనించిన గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన ఏటూరునాగా రం సామాజిక వైద్యశాలకు తరలించడం జరిగింది. పరిస్థితి విషమంగా ఉండటంతో ఏటూరునాగారం నుంచి ములుగు జిల్లా ఆసుపత్రి తరలించడం జరిగింది. నాగయ్య ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కొరకు ములుగు జిల్లా ఆసుపత్రి నుంచి వరంగల్ యంజియం హాస్పిటలుకు తరలించినట్లు సమాచారం.

# అభివృద్ధి పలాలు అందరికీ అందేలా చూస్తాం

### అర్హులకు న్యాయం చేస్తాం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### కొండాపూర్ ధర్మారావుపేట గ్రామ సభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

గణపురం రూరల్, జనవర 23 మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి పలాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని అర్హులకు న్యాయం చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని కొండాపూర్ ధర్మారావుపేట గ్రామాల్లో నిర్వహించిన గ్రామా ప్రజా పాలన సభల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఅభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడం కోసమే గ్రామ సభలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26 నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ



స్వామి,ఎంపీడీవో ఎ ల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో సుభాష్ చంద్రబోస్ కు ఘన నివాళులు

గీసుగొండ జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) భారత స్వాతంత్ర్య సమరయోధుడు,ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా 16వ డివిజన్ ధర్మారంలో బీజేపీ శ్రేణులు నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ 16వ డివిజన్ అధ్యక్షురాలు జలిగపు ప్రసన్న మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటం అనన్య సామాన్యమని కీర్తించారు.దేశం కన్నా ఏదీ మిన్న కాదు అని చెప్పిన ఆ యోధుని స్ఫూర్తి ఎప్పటికీ అనుసరణీయమేనని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీరాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు,డివిజన్ కౌన్సిల్ గోదాసి అశ్విని కుమార్,బీజేపీ జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు బండారు కళ్యాణి,బీజేపీ జిల్లా నాయకులు సుంకరి రాజు జాలిగాపు రాంప్రసాద్,శక్తి కేంద్ర ఇంచార్జ్



బైకని వెంకటేష్, భూత్ అధ్యక్షులు మరియు,డివిజన్ నాయకులు బీజేవైఎం నాయకులు విజయ్ స్థానిక నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు

# దరఖాస్తులను పక్కా గా ఆన్లైన్ చేయాలి







## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

సంగెం, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: దరఖాస్తులను పక్కాగా ఆన్లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంగెం తహసీల్దార్,ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా,రేషన్ కార్డులు పై వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ ఎంట్రీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ఎంట్రీలు చేసి పెండింగ్ లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి సంగెం తహసీల్దార్ రాజకుమార్ ,ఎంపీడీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

---

## బ్యాంకుల భద్రతపై అధికారులు దృష్టి పెట్టాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి , జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: వినియోగదారుల సొమ్ము కాపాడేందుకు బ్యాంక్ అధికారులు బ్యాంకు భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వినియోగదారుల సొమ్మును భద్రపరుస్తున్న సంబంధిత బ్యాంక్ అధికారులు తీసుకోవాల్సిన భద్రత చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రై సిటి పరిధిలో ని ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకులు, ప్రవేట్ బ్యాంకులకు చెందిన బ్యాంకర్లతో గురవారం పోలీస్ కమషనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా వినియోగదారుల సోమ్ము భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను బ్యాంకర్లు వివరించారు. అనంతరం ఇటీవల జరిగిన కొన్ని సంఘట నలను ఉదారణగా ప్రస్తావిస్తూ బ్యాంకర్ల తప్పిదాలపై పోలీస్ కమిషనర్ వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు పలు సూచనలు చేస్తూ బ్యాంకర్లు తప్పనిసరిగా బ్యాంకులతో పాటు ఏటియంల భద్రత కోసం సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయడంతో పాటు వారు ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత బ్యాంక్ అధికారులు క్షేత్ర స్థాయిలో తనీఖీ చేయాలన్నారు ముఖ్యంగా సిసి కెమెరాల పనీ తీరుకు ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, వీలైనంత వరకు బ్యాంక్ లోపల, బయట వైపు సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా చోరీ యత్నించే అవకాశాలు ఉన్న ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సిసి కెమెరాల దృష్యాలను క్లౌడ్ స్టోరేజీ లేదా ప్ర త్యామ్నయ స్టోరేజ్ సిస్టంలో భద్రపర్చాలని, బ్యాంక్ పరిసరాల్లో ఎప్పటి కప్పుడు పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వెలుగు కోసం లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం నూతన టెక్నాలజీ సంబంధిం చి అలా రములను ఏర్పాటు చేసుకోవడం తో పాటు, అధిక భద్రత ఉన్న అల్మారా లను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. బ్యాంక్ ప్రధాన కార్యాలయము నిబంధనలను అనుసరించి సాయుధ సిబ్బందితో తగిన భద్రతతో ఏటియం లో డబ్బును లోడ్ చేసేందుకు డబ్బు ను తరలించే సమయంలో బ్యాంకర్ల నిబంధనలను తప్పక పాటించాల్సి ఉంటుందని చెప్పారు. బ్యాంక్లో అనుమానస్పదంగా సంచరించే వ్యక్తుల పట్ల అధికా రులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిం చాలని పోలీస్ కమిషనర్ బ్యాం కర్లకు సూచించారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఏసిపిలు జితేందర్,తిరుమల్, దేవేందర్ రెడ్డి, విజయ్కుమార్ పాల్గోన్నారు.

---

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలని ఆదేశం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు రూరల్, జనవరి 23 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందజేయా లని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిసరాలను పరిశీలించడం తో పాటు వంట గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు నిత్యం పరిశీలిస్తూ ఉన్నత చదువులు చదివే విధంగా నాణ్యమైన బోధన చేయాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతిరోజు మెనూ పాటించాలని, సమయానికి ఆహారం అందించడంతో పాటు విద్యను బోధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించాలని, కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్ఎస్ స్టేడియాన్ని సందర్శించిన కలెక్టర్



హనుమకొండ , జనవరి 23 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జేఎన్ ఎస్ స్టేడియాన్ని కలెక్టర్ పి.ప్రావిణ్య గురువారం సందర్శించారు. ఇంతకు ముందు స్టేడియం ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించగా స్టేడియంలో మౌలిక వసతుల సదుపాయాల కల్పన కృషి చేయాలని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించారు. మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అధికారులు తయారు చేయగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టేడియంలో కలియతిరిగారు. జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, జిమ్నాస్టిక్ హాల్ ను సందర్శించారు. హనుమకొండ డివైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్ కలెక్టర్ కు స్టేడియంలోని మౌలిక వసతులపై వివరించారు. మొదట స్విమ్మింగ్ పూల్ లో కావలసిన మైనర్ రిపేర్ ల ను వివరించారు. స్విమ్మింగ్ పూల్ గేటు ఎదుట నీరు నిలవకుండా కల్వర్టు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్డు కూడా ఏర్పాటు చేయాలని ఇంజనీర్లకు సూచించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలోని బ్యాడ్మింటన్ కోర్టుకు కావలసిన రిపేర్ లపై డి వైఎస్ఓ అశోక్ కుమార్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిమ్నాస్టిక్ హాల్ ను తనిఖీ చేశారు. అలాగే నూతనంగా ఏర్పాటు





చేస్తున్న రెజ్లింగ్, కబడ్డీ ఇండోర్ స్టేడియం పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. క్రీడాకారుల కోసం టాయిలెట్ల ఏర్పాటుతో పాటు మౌలిక వసతులపై తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండలో క్రీడల అభివృద్ధి కోసం అన్ని వర్గాలతో సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇంజనీర్లు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

### లబ్ధిదారులు ఆందోళనకు గురి కావద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 23 ,మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్₹ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 16వ వార్డు సభలో మూడవ రోజు కొనసాగుతున్న ప్రజాపాలన వార్డు సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ₹జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులకు ఈ పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో కొత్త దరఖాస్తులు, అలాగే సర్వేలో సేకరించిన వివరాల మేరకు రూపొందించిన జాబితాలో గల అభ్యంతరాల దరఖాస్తులను అందించవచ్చని తెలిపారు. అదే విధంగా ఎంపిడిఓ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని భరోసా కల్పించారు.అలాగే లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, ఇది అర్హుల తుది జాబితా కాదని, కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని, అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరాం, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గాదెపాక రామ్ చందర్, తహసీల్దార్ హుస్సేన్, డీసీఎస్ఓ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

---

# రసా బసాగా పసర గ్రామసభ

**మరణించిన వ్యక్తులకు ఆత్మీయ భరోసాలో చోటు..!!**

**ఆత్మీయ భరోసా పై నిలదీసిన ప్రజలు**

**వంద రోజులు పనిచేసిన ఆత్మీయ భరోసాకు నోచుకోలేమా**

**ప్రజల ఆందోళన, శాపనార్ధాలతో అట్టుడికిన గ్రామసభ**



గోవిందరావుపేట, జనవరి 23 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పస్రా గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ప్రజా పాలన రసాభాసగా ముగిసింది. గురువారం పసర గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్వేత అధ్యక్షతన అధికారులు ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో జోహార్ రెడ్డి హాజరైనారు. ఈ సభకు వేలాది మంది గ్రామస్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో జవహర్ రెడ్డి వివిధ పథకాలకు సంబంధించిన లిస్టులు చదువుతుండగా ప్రజలు అడ్డుకున్నారు. ప్రజా పాలనలో గ్రామసభ తుది నిర్ణయం అని అన్నారు. ఆత్మీయ భరోసా పేరుతో 2000 మంది ఉపాధి హామీ పని చేస్తే కేవలం 115 మందికి మాత్రమే ఎలా ఇస్తారని నిలదీశారు. ఇందులో ఇద్దరు చనిపోయిన వారికి రావడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వంద రోజులు పని చేసిన వారికి కూడా ఆత్మీయ భరోసా రాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో సభ వేదికపైకి దూసుకు వెళ్లి మహిళలు శాపనార్ధాలు పెట్టారు. కష్టపడ్డ వారికి ఆత్మీయ భరోసా అందడం లేదని కొంతమంది దళారుల చేతుల్లోకి ఆత్మీయ భరోసా వెళుతుందని ధ్వజమెత్తారు. ఎవరికోసం ఈ ప్రజా పాలన అని నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో భూమి ఉన్నవారు లేనివారు అని విభజన చేసి ఏ ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడం పట్ల ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రభుత్వం రైతు భరోసా పేరుతో పెట్టిన పథకాన్ని ఎకరాకు 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. కానీ సాగులో ఉన్న పట్టాలు రాని



వారి పరిస్థితి ఏంటని పలువురు రైతులు ప్రశ్నించారు. పసర నాగారం శివారులో 109 సర్వే నెంబర్ లో ఉన్న 10 ఎకరాల భూమి సాగులో లేదని నిరుపేదలు అందులో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నారని అందుకోసం రైతు భరోసా రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. పక్కనే సాగులో ఉన్న 30 ఎకరాల భూమి సన్న, చిన్న కారు రైతులు సాగులో ఉన్న పుల్యాల వసంత పేరుతో అక్రమ పట్టా పొందారని వారి రైతు భరోసా వెంటనే రద్దుచేసి రైతులకు భూమిపై హక్కు కల్పించాలని రైతులు గ్రామసభలో ఆందోళన చేశారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకొని రైతు భరోసా రద్దు చేస్తామని తీర్మానం గ్రామ సభలో చేశారు. ప్రభుత్వ ప్రజా పాలన గ్రామసభ నిర్వహణకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సృజన్ కుమార్, సిఐ రవీందర్, ఎస్సై కమలాకర్, వ్యవసాయ శాఖ అధికారి దాదా సింగ్, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, ఎంపీఓ పూనం శరత్, ఆర్ఐ రాజేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

స్టేషన్ ఘనపూర్, జనవరి23,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలో సుభాష్ చంద్ర బోస్ 128 వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బొడ్రాయి వద్ద గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ బ్రిటిష్ వారి పరిపాలన నుండి భారతదేశాన్ని విముక్తి చేయడంలో కీలక పాత్రధారుడుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉన్నాడని పేర్కొన్నారు. చర్యకు ప్రతి చర్య సరైన సమాధానమని ఎంచుకున్న మార్గాన్ని ఎక్కడ కూడా తలవంచకుండా దేశ ప్రజలలో చైతన్యం కలిగించారని తెలిపారు.ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ సందర్భంగాసు-మిత్ర మండలి ఆధ్వర్యంలో కూరగాయలు సాగు చేసే మహిళా రైతులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క ఆశయ సాధనలు వారు ఈ భారతదేశానికి చేసినటువంటి సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ఇలాంటి చిరు సన్మానాలతో రైతులను ప్రోత్సహిస్తున్నటువంటి సు-మిత్ర మండలి సభ్యులను అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివునిపల్లి మాజీ సర్పంచ్ బూర్ల విష్ణు, సు-మిత్ర ప్రభాకర్ , వీటి శ్రీనివాస్, పాలకుర్తి సోమశేఖర్ , ఎండి దస్తగిరి, నాగ బండి వెంకట్రాంనర్సయ్య , కొకోటి రాంకిషన్, అంచూరి శ్రీరాములు , తోట సురేందర్, శాగ సురేష్ , తోట రమేష్, గోలి రాజశేఖర్, గోరంట్ల యాదగిరి, కొండ వేణు, కొలనుపాక శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి



## భూపాలపల్లి డి.ఎస్.పి అవిరినేని సంపత్ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని భూపాలపల్లి డి.ఎస్.పి అవిరినేని సంపత్ రావు అన్నారు. గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో కాలనీవాసులతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో డిఎస్పి సంపత్ రావు, సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాలని వాసులు దొంగల రాజేందర్ కాలని వాసులు ఆనరాజ్ అనిల్, వైనాలకిరణ్ చెక్క శంకర్ బొల్లపల్లి తిరుపతి, నరసింహ తాండ్ర హరీష్ సంతోష్ వేణు శ్రీనివాస్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కాలనీ రెండవ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

## సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్:జిల్లా కేంద్రంలోని సర్వేనెంబర్ 280లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించడం జరుగుతుందని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సోతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీ రెండో ఆవిర్భావ వేడుకల ను పురస్కరించుకొని ఈ నెల 24వ తేదీన భగత్ సింగ్ కాలనీ లో బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలు సుమారు 1500 మంది గుడిసెలు వేసుకొని నివసించడం జరుగుతుందని తెలిపారు. భగత్ సింగ్ కాలనీలో రోడ్లు, సైడ్ డ్రైనేజ్, ఇంటి నెంబర్లను వెంటనే అధికారులు కేటాయించాలని కోరారు. గుడిసె వాసుల మంచి నీళ్ల కోసం సుమారు రెండు లక్షల నిధులతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర



సత్యనారాయణ రావు బోర్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బోర్ ని బహిరంగ సభ రోజున ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాతరాజు సతీష్,నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, తిరుపతి, రవి, సింహాద్రి, రమేష్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## నేతాజీ సర్వీస్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన

## డ్రగ్స్ కు అలవాటు పడితే భవిష్యత్తు నాశనం

## గీసుగొండ ఎస్ఐ - ప్రశాంత్ బాబు

గీసుగొండ జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): నేతాజి సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా 15 వ డివిజన్ మొగిలి చెర్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నేతాజి సర్వీస్ టీమ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డ్రగ్స్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీసుగొండ ఎస్.ఐ ప్రశాంత్ బాబు హాజరై నేతాజి సుభాష్ చంద్ర బోస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి,విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం ఎస్.ఐ మా







ట్లాడుతూ యువత ( డ్రగ్స్) మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందని,దేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక చోట పెద్దఎత్తున మత్తుపదార్థాలు పట్టుబడటం పరిపాటిగా మారిందన్నారు.ఒకప్పుడు పట్టణాలు నగరాలకే పరిమితమైన మత్తుపదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించిందని,మత్తు పదార్థాలు రకరకాల రూపంలో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయని,.ధూమపానం, మద్య పానంతో సరదాగా మొదలయ్యే అలవాటు క్రమంగా( డ్రగ్స్) మాదకద్రవ్యాల దాకా విస్తరిస్తోందని అన్నారు.నేతాజి సర్వీస్ టీమ్ ఈ డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కలిపించడం అభినందనీయమని తెలిపారు.యువత చెడు మార్గాల్లో ప్రయాణించకుండా సమాజానికి ఉపయోగకరంగా సామాజిక సేవ కార్యక్రమాలను చేయడం ద్వారా ముందుతరాల వారికి ఆదర్శంగా నిలుస్తామని పేర్కొన్నారు. అనంతరం నేతాజి సర్వీస్ టీమ్ అధ్యక్షులు మొగసాని శంకర్ మాట్లాడుతూ గంజాయిలో ఉండే టెట్రా హైడ్రోకెనబినాయిడ్ (టీహెచ్సీ) అనే రసాయనం బానిసలుగా మారుస్తుందని, అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపి శ్రద్ధ ,ఏకాగ్రత జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తుందని హెచ్చరించారు.చురుకుదనం సన్నగిల్లుతుందని,గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని,గంజాయి, మత్తుపదార్థాలను సేవించిన తరవాత వ్యక్తులు తమకు తాము గాయపరచుకోవడంతో పాటు ఇతరులపై దాడులు,హత్యలు, దొంగతనాల వంటి నేరాలకు పాల్పడుతారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, బరుపటి అనిల్ కుమార్,మంద సాయి ,హరీష్, వెంకటేష్ ,విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు

# శాయంపేట నుంచి న్యూ ఢిల్లీకి



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్న మహిళ పారిశ్రామిక వేత్త

రాష్ట్రం తరపున సెర్ఫ్ నుంచి అవకాశం

మహిళా సంఘాలలో లోన్లు తీసుకొని స్వయం ఉపాధి పొందిన కల్పన

మరో ఆరుగురికి ఉపాధి చూపించిన మహిళ

సెంట్రల్ మినిస్టర్ల తో ముఖాముఖి కి దక్కిన అవకాశం





శాయంపేట, జనవరి 23 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా శాయంపేట కు చెందిన సాధారణ స్వయం సహాయక సంఘం మహిళ దాసరి కల్పన.. త్వరలో జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనుంది. రాష్ట్రం తరపున సేర్ఫ్ ద్వారా ఎంపికైన ఏకైక మహిళ పారిశ్రామిక వేత్త ఈమె. మహిళా సంఘాలలో లోన్లు తీసుకొని తాను స్వయం ఉపాధి పొందడం తో పాటు మరో ఆరుగురికి కల్పన ఉపాధి చూపించారు. రాష్ట్రంలో మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగి సెంట్రల్ మినిస్టర్లతో ముఖాముఖి జరపడానికి ఎంపికయ్యారు. ఆ వివరాలిలా ఇలా ఉన్నాయి. శాయంపేట మండల కేంద్రానికి చెందిన దాసరి కల్పన ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నారు. ఈమెకు భర్త, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సరస్వతి స్వయం సహాయక సంఘం లో 2001 లో కల్పన సభ్యురాలిగా చేరారు. కుట్టు మిషన్ ద్వారా లంగాలు, జాకెట్లు కుడుతూ ఉపాధి పొందేవారు. ఈమెకు హిందీ భాష కూడా వచ్చు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా తరపున హనుమకొండ జిల్లా సమాఖ్య తరపున సీ అర్పి ట్రైనింగ్ కి ఎంపికయ్యారు. 2016 లో వంద రోజుల పాటు శిక్షణ తీసుకొని 2017 నుంచి 8 పర్యాయాలు సీ ఆర్పి గా ఉత్తర్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాలకు వెళ్లి పని చేశారు. ఇంట్లో వెళితే ఒక్కోసారి 3 నెలల పాటు డ్యూటీ చేయాల్సి వచ్చేది. 2020 లో నానో ఓవెన్ బాగ్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు.డ్వాక్రా సంఘాల మహిళల్ని లక్షధికారులను తయారు చేయడమే లక్ష్యంగా సేర్ఫ్ లఖ్ పతి దిది అనే కార్యక్రమాన్ని ప్రారంభించగా ఆ అవకాశాన్ని కల్పన ఉపయోగించుకున్నారు. శాయంపేట మండల సమాఖ్య తరపున రూ.15 లక్షల లోన్ తీసుకొని శాయంపేటలో 2020 లో నాన్ ఓవెన్ బ్యాగ్ ల తయారీ పరిశ్రమ స్టార్ట్ చేశారు. తను కూడా సొంతంగా మరో రూ.10 లక్షలు పెట్టుబడిగా పెట్టారు. మార్కెటింగ్ విషయానికి వచ్చేసరికి మొదట్లో కొద్దిగా ఇబ్బంది అయినా క్రమ క్రమంగా ఉత్పత్తి పెంచుకుంటూ ప్రస్తుతం ఏడాదికి రూ.1.20 కోట్ల టర్నోవర్ సాధించారు. తనతో పాటు ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులకు ఉపాధి కల్పిస్తున్నారు.

## రాష్ట్రం తరపున ఎంపికైన మహిళ పారిశ్రామిక వేత్త... దేశ రాజధాని న్యూ ఢిల్లీలో

జనవరి 26 న జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం రాష్ట్రం తరపున ఓ మహిళ పాల్గొనే అవకాశం దక్కింది. అయితే ఈ అవకాశం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( సేర్ఫ్) తరపున మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగిన దాసరి కల్పన కు దక్కింది. ఈ విషయాన్ని హనుమకొండ జిల్లా ఐబీ డీపీఎం అనిల్ కుమార్, శాయంపేట ఏపీఎం శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం తో పాటు పలువురు సెంట్రల్ మినిస్టర్స్ తో ముఖాముఖి కార్యక్రమంలో కల్పన పాల్గొంటారని వారిద్దరూ తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొనడానికి కల్పన దంపతులు గురువారం న్యూ ఢిల్లీకి బయల్దేరి వెళ్ళినట్లుగా చెప్పారు.

## ఈ అవకాశం దక్కడం నాకో వరం...

నేను చిన్నప్పటి నుంచి చాలా కష్టాలు పడ్డాను. పెళ్లి అయిన కొత్తలో కుట్టు మిషన్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకున్నాను. నా ఇద్దరు కూతుర్లను వదిలేసి సీఆర్పి గా పని చేయడానికి పొరుగు రాష్ట్రాలకు వెళ్ళాను. అక్కడ కనీసం సెల్ ఫోన్ సిగ్నల్స్ ఉండేవి కావు. నా భర్త, పిల్లల్తో కూడా మాట్లాడే అవకాశం దక్కేది కాదు. ఇంతలో లక్ పతి దిది కార్యక్రమం ద్వారా నాకు గొప్ప అవకాశం దక్కింది. నానో ఓవెన్ బ్యాగ్ పరిశ్రమ స్థాపించి దీని ద్వారా వచ్చే ఆదాయం తో నా ఇద్దరు కుతుర్లను ఇంజనీరింగ్ చదివిస్తున్నాను. ఈ పరిశ్రమ నడపడంలో నా భర్త సహకారం మరువలేనిది.



# ఆదివాసీలపై దృష్టి పెట్టి ఎస్టీ వర్గీకరణ జరపాలి

అస్తిత్వాన్ని కోల్పోతున్న ఆదివాసీలు

అక్రమంగా ఎస్టీ హోదా అనుభవిస్తున్న గిరిజనేతరులను తరిమికొట్టాలి

ఆదివాసీ బిడ్డల భవిష్యత్తును కాపాడాలి

తోటి తెగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు : గుర్రం రఘు

హన్మకొండ జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): అక్రమంగా ఎస్టీ హోదా అనుభవిస్తున్న గిరిజనేతరులను తరిమికొట్టాలని తోటి తెగ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు పేర్కొన్నారు.గురువారం గిరిజనభవన్ లో జరిగిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభలో 9 తెగల నుండి జిల్లా తోటి తెగ అధ్యక్షులు గుర్రం రఘు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు గిరిజనేతర ప్రాబల్యం ముందు ఏకంగా అస్థిత్వానే కోల్పోయి ఎస్టి సమాజంలో మైనారిటీలుగా మిగిలిపోతున్నారని,చదువుకున్న యువత వివిధ రకాల మత్తు మాయలో పడి చదువు నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగులుగా మిగిలిపోయి రాజకీయ పార్టీల జెండా బానిసలుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.చదువులో ముందంజలో ఉన్న గిరిజనేతర పిల్లలు ఎస్టి హోదా లో ఉన్న ఉపాధి,ఉద్యోగ,రాజకీయ రాజ్యాధికార అవకాశాలను వినియోగిస్తూ వారి ఆర్థిక జీవన ప్రమాణాలను మెర్గు పర్చుకుంటున్నారని తెలిపారు. అక్రమంగా ఎస్టి హోదా అనుభవిస్తున్న గిరిజనేతరులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఆదివాసీల సమస్యలకు వస్తే విద్యా, వైద్యం,సంపద ఉత్పత్తి నుండి దూరం చేసి ఏకంగా ఆదివాసిలనే కనుమరుగు చెసే స్థాయికి ఈ పాలకులు కుట్ర చేస్తున్నారని,ఇకనైనా ఆదివాసీల పై దృష్టి పెట్టీ ఎస్టి వర్గీకరణ జరపాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఐదవ షెడ్యూల్,పీసా చట్టాలు ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని, మైదాన ప్రాంతం లో స్థిరపడి ఉన్న ఆదివాసులను, పి వి టి జి తెగలను ప్రత్యేకంగా గుర్తించి మైదానా ప్రాంత పివిటిజి కార్పొరేషన్ ఏర్పాటుతో ఆదివాసీల ఆర్థిక వనరులు మెరుగుపరచాలని,విద్యా పరంగా ప్రత్యేక పివిటిజి ల స్కూల్,కాలేజీ నిర్మాణం వరంగల్ జిల్లా కేంద్రంగా చేపట్టాలని అన్నారు.ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన క్రీడా విద్యాలయాల్లో స్పోర్ట్స్ కోచ్ లు లేక క్రీడా విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు.పేరుకే స్పోర్ట్స్ అని, సరైన కోచ్ లు లేరని,స్పోర్ట్స్ డైట్ మెయింటెయిన్ లేదని ఆరోపించారు. రెగ్యులర్ టీచర్స్ లేక ఒప్పంద టీచర్ లో నెట్టుకొస్తున్నారని,ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ విద్యార్థులు ఎక్కువగా ఉంటారుని,వారి జన్యువులోనే విలువిద్య ,పరుగు పందెం



నైపుణ్యత ఇమిడి ఉంటుందని పేర్కొన్నారు. అలాంటి పిల్లల్లో నైపుణ్యత వెలికి తీస్తే ఎన్నో ఆణిముత్యాలు ఒలంపిక్స్ ముంగిట రాష్ట్ర గౌరవాన్ని నిలబెడతారని ఆశాభా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏజెన్సీలో ఆదివాసీ బిడ్డ సీతక్క మంత్రి గా ఉన్నారని,ఆదివాసీ ప్రజాసంఘాలు,ఆదివాసీ విద్యార్థి సంఘాలు చొరవ చూపి జాతి ఆదివాసీ బిడ్డల భవిష్యత్తును మెరుగుపరిచేలా ఒక ఆర్చరీ,అథ్లెటిక్ లకు కోచ్ లను ను అందించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి,మంత్రి సీతక్క దృష్టికీ తీసుకెళ్లాలని ఆయన కోరారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



## సంక్షేమ పథకాల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



జనగామ అర్బన్, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: సంక్షేమ పథకాల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతంగా చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జనగామ మండల ఎంపీడీవో కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి సంక్షేమ పథకాల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా చేపడుతున్న ఆత్మీయ భరోసా డాటా ఎంట్రీ ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. తప్పులు లేకుండా జాగ్రత్తగా సేకరించిన నివేదికలోని అన్ని పేర్లను ఆన్లైన్ చేయాలన్నారు. అదనపు కలెక్టరు వెంట ఎంపీడీవో సంపత్ కుమార్, ఏపీఓ డాటా ఎంట్రీ ఈజీఎస్ ఆపరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తాం
### ఎవరు అపోహలు నమ్మవద్దు
### జిల్లాలో ఎలాంటి వ్యతిరేకత లేదు
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

గోవిందరావుపేట, జనవరి 23 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని, లబ్ధిదారుల ఎంపికపై వస్తున్న అపోహలను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం పస్రా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన గ్రామసభ కు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామసభలలో స్వీకరించిన దరఖాస్తులు కానీ గతంలో ఇచ్చిన దరఖాస్తులను పరిగణ ల్లోకి తీసుకొని తొలి జాబితాలు ప్రకటించడం జరుగుతుందని, పూర్తి పరిశీలన అనంతరమే తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు ఇప్పుడే కాకుండా ఇప్పటికైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ఆయా పథకాలకు అర్హత ఉన్న లబ్ధిదారులను కచ్చితంగా గుర్తించి అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని, నిజమేనా అర్హులను గుర్తించిన అనంతరమే గ్రామ సభలలో పేర్లను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి



పలు గ్రామాలకు చెందిన ప్రజలు జిల్లా మండల కార్యాలయల చుట్టూ తిరిగేవారని, నేడు గ్రామాలలోనే అధికారుల సమక్షంలో లబ్ధిదారులు ఎంపిక చేయడం గ్రామీణ ప్రజలకు ఎంతోగాను ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు రాని పక్షంలో అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రతిరోజు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నాయని, పలు పథకాలను లబ్ధి పొందని అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జవహర్ రెడ్డి, తాహసిల్దార్ సృజన్ మరియు ఆయా శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో రాజకీయ నాయకుల రగడ

**సభ ప్రారంభం కాకముందే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య పొలిటికల్ వార్**

**గందరగోళంలో సజావుగా సాగని గ్రామసభ**

**షరతులు లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని సిపిఐ(ఎం) నాయకుల డిమాండ్**

**అర్హులందరికీ పథకాలు అమలు అయ్యే విధంగా చూడాలని గ్రామ సభలో గ్రామస్తుల ఆందోళన**



ఇనుగుర్తి, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రం,చిన్న నాగారం,చీన్య తండా గ్రామాల్లో ప్రజా పాలన పేరిట గ్రామ సభలు నిర్వహించగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన గ్రామసభలో సభ ప్రారంభం కాకముందే ఒక్కసారిగా కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకుల మధ్య పొలిటికల్ వార్ మొదలైంది.ఇరు పార్టీల



నాయకులు గందరగోళం సృష్టించడంతో సభ సజావుగా సాగలేకపోయింది. సభ మొదలైన కొద్దిసేపటికి సిపిఐ(ఎం) పార్టీ నాయకులు స్టేజిపై ఉన్న అధికారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉన్న షరతులను తొలగించి వ్యవసాయ భూమిలేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలయ్యే విధంగా చూడాలని వినతి పత్రాన్ని అందజేశారు.సాగులో లేని 66 ఎకరాల భూమికి రైతు భరోసా పథకం వర్తించదని వ్యవసాయ అధికారులు సభలో ప్రకటించారు.అదేవిధంగా సభలో ప్రకటించిన వివిధ పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాలలో పేర్లు లేని వారు భయాందోళనకు గురి అవ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ విడివిడిగా




సంబంధిత పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు గ్రామసభలో వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి,ఎంపీఓ హరి ప్రసాద్,డిప్యూటీ తాహశీల్దార్ ఆకుల రవి,నెల్లికుదురు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలి

**ఈ నెల 26న ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభం**

**అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి**

**స్టేడియంలో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలి**

**రాకపోకల సమస్యలు ఉత్పన్నం కావద్దు**

**ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, జనవరి 23 ,మేజర్ న్యూస్ సూర్య: గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ధర్మకంచలో గల మినీ స్టేడియాన్ని డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం సందర్శించి, గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల గురించి పరిశీలించి, పోలీస్, రెవెన్యూ, వివిధ శాఖల సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేజ్ నిర్వహణ, ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని ఆర్డీవో ను ఆదేశించారు. స్టేడియం చదును, పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ కు సూచించారు. డీడబ్ల్యూఓ, వ్యవసాయ శాఖ, ఫిషరీస్, టూరిజం, మెప్మా, విజయ డెయిరీ, తదితర శాఖలకు చెందిన స్టాల్స్ లను ఏర్పాటు చేయాలని డీఆర్డీఓను ఆదేశించారు. అగ్నిమాపక యంత్రం, అంబులెన్స్, ఆరోగ్య శాఖ సిబ్బంది, కిట్లను అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని, రాకపోకలకు ఆటంకం కలగకుండా పార్కింగ్ స్థలాన్ని కేటాయించి, వచ్చే దారి, వెళ్ళే దారులను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని, పటిష్ట పోలీసు భద్రత ఉండేలా చూసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన జాగ్రత్తలను పాటించాలని, అన్ని శాఖల అధికారులు సంయుక్తంగా సమన్వయంతో పనిచేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు, ప్రజలు, విద్యార్థులు ఈ నెల 26 వ తేదీన ఉదయం 8.30 గంటల వరకు స్టేడియంకి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు . కార్యక్రమంలో ఏఎస్పీ పండారి చేతన్ నితిన్, ఆర్డీవో గోపీరాం, డీఏఓ రామారావు నాయక్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఎంసీఎస్ సరస్వతి, డీఆర్డీఏ వసంత, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పేదలను అభివృద్ధి చేయడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

**పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ**







పరకాల, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: పేదలను అభివృద్ధి చేయడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. గురువారం పరకాల మున్సిపల్ పరిధిలోని సిఎస్ఐ స్కూల్లో ఐదు వార్డుల సభలు నిర్వహించగా ముఖ్య అతిథిగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతున్న లిస్టులో ఎవరి పేరైన రానిచో ఆందోళన చెందవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియని అందరి అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కె .సుష్మ, మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, బండి రాణి, శనిగరపు రజిని, మార్క ఉమా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఫాతిమా, పరకాల మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రుద్రమదేవి, అగ్రికల్చర్ ఏ ఈ ఓ శైలజ, మెప్మా సతీష్, హెల్త్ డిపార్ట్మెంట్, ఆశ వర్కర్లు సిబ్బంది, ఆర్పీలు , వార్డు ఆఫీసర్లు ఐదు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# పథకాల ఎంపికలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ధ్యేయం**

**ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్**

మల్హార్, జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎంపిక చేస్తారని ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన పని లేదని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న పథకాలకు ప్రజా పాలనలో ఇంతకు ముందు



దరఖాస్తు చేసుకొని వారు కూడా ఇప్పుడు నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని అట్టి దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని అదే గ్రామ సభలో అర్హులైన వారిని ఎంపిక చేయడం జరిగుతుందని అన్నారు. సంక్షేమ పథకాల ఎంపిక ప్రక్రియ నిరంతరం జరుగుతుందని ప్రజలెవరు దళారులను ఆశ్రయించవద్దని పారదర్శకంగా అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో కొందరు కుట్రలు పన్ని అమాయక ప్రజలను గందరగోళానికి గురి చేసి గ్రామ సభల్లో గొడవ చేయాలని చూస్తున్నారని అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

# సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ




**సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి**

ఏటూరునాగారం జనవరి 23మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్.మండల కార్యదర్శి చిటమట రమేష్ లు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పేద .మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక బారాలు మోపుతూ నడ్డి విరుస్తుందన్నారు. ఇదే కాకుండా అనేక సంవత్సరాలుగా ఈ లౌకిక దేశంలో రామ్. రహీం. రాబర్ట్ అనే మతాల మధ్యన తేడా లేకుండా అన్నదమ్ముల భావంతో ఉన్న ప్రజల మధ్యన మతోన్మాద చిచ్చు పెడుతూ రాజ్యాంగ పలాలు అనుభవిస్తూ రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మాన్ని అమలుచేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 25 నుండి 28 వరకు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభల్లో పేదలు. రైతులు. కూలీలు. అసంఘటిత కార్మికులు. నిరుద్యోగులు. ఉద్యోగులు. మధ్యతరగతి ప్రజలు. మహిళలు. యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ మహాసభను మేధావులు .అన్ని వర్గాల ప్రజలు సహకరించి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఈ మహాసభలకు అఖిలభారత కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్. పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు. బృందాకరత్. విజయ రాఘవన్ హాజరవుతున్నారన్నారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎండి యాకూబ్. బాలోజు రమేష్. ఎండి అంకుషావలి. వసంత నాగయ్య. నాయిని కృష్ణ. అంతటి సంజీవ తదితరులు పాల్గొన్నారు

# గణతంత్ర వేడుకలకు తాజా మాజీ సర్పంచ్ గోనే మల్లారెడ్డి

గీసుగొండ జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): మండ లములోని జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి తాజా మాజీ సర్పంచ్ మల్లారెడ్డి కి అరుదైన అవకాశం లభించింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ లో పాల్గొనే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు. గంగదేవిపల్లి గ్రామం అభి వృద్ధి చెందిన తీరును గురించి పలు మార్లు ప్రసార భారతి ద్వారా మన్ కి భాత్ లో ప్రధాని మోడీ మూడుసార్లు ప్రస్తావించారు. 2014, 2016,2017 సంవత్సరాల్లో ప్రస్తావించారు.గ్రామములో 25 సంవత్సరాల క్రితమే లిచ్ పిట్ ( రెండు గుంతల) టెక్నాలజీ తో మరుగుదొడ్లను నిర్మించుకొని మలాన్ని ఎరువుగా మార్చుకోవటం గురించి దేశం లోని అన్ని రాష్ట్రాల ప్రిన్స్ పల్ సెక్రటరీల తో పాటు స్వచ్ భారత్ మిషన్ ఇన్చార్జి పరమేశ్వరన్ అయ్యర్ గ్రామాన్ని సందర్శించి అభినందించారు .గ్రామస్థులు ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాల ప్రిన్సిపల్ సెక్రెటరీ తో పాటు గంగదేవిపల్లి గ్రామానికి సంబంధించిన డాక్యుమెంటరీ ఫిల్ముు ఏడు నిమిషాల పాటు ఢిల్లీలో ప్రచారం చేశారు.గంగదేవిపల్లి గ్రామ ప్రజల ఐక్యతతో సాధించిన అభివృద్ధికి తనకు ఆహ్వానం అందినట్లు తాజా మాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి వివరించారు.






# ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న కిలాడీ లేడి అరెస్టు




హనుమకొండ, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఒంటరి ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడతున్న మహిళా దొంగను హనుమకొండ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితురాలి నుండి సుమారు 15లక్షల 50 వేల రూపాయల విలువ గల 188 గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు సంబంధించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ శివనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న విజయ భర్త కార్పెంటర్గా పనిచేస్తూ వచ్చిన అదాయంతో అతను మద్యం సేవిస్తుండంతో ఇంటి అవసరాలకు డబ్బు లేక పోవడంతో పాటు, ఇల్లు గడవడం కష్టం కావడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకుంది. ఇందుకోసం బట్టల దుకాణాల్లో చీరల చోరీలతో పాటు బస్సులు, రైలు, ఆటోల్లో ఒంటరిగా ప్రయాణించే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని బంగారు అభరణాల చోరీలకు పాల్పడేందుకు నిందితురాలు సిద్ధపడింది. ఇందులో భాగంగా నిందితురాలు మొదటి సారిగా ఖమ్మం నుండి రైలులో వరంగల్కు వస్తున్న క్రమంలో తోలిసారి మహిళ బ్యాగులు, పర్సులు చోరీకి పాల్పడి పోలీసులకు చిక్కి జైలుకు వెళ్ళింది. ఇదే రీతీలో నిందితురాలు ఇంతేజార్గంజ్ పరిధిలో7చోరీలకు, మట్టెవాడ,ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చోప్పున హసన్పర్తి, కొత్తగూడెం, ఖమ్మం రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి చోప్పున మొత్తం 14 చోరీలకు పాల్పడి పలుమార్లు జైలు జీవితం గడిపింది.నిందితురాలు జైలు నుండి విడుదల అయిన అనంతరం ఆమెలో ఎలాంటి మార్పు రాకపోవడంతో పాటు, నిందితులు గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చి మాసాల్లో హనుమకొండ బస్టాండ్లో ఒంటరిగా బస్సు ఎక్కుతున్న ఇద్దరు మహిళల మెడల్లోని బంగారు అభరణాలను చోరీ చేయగా,డిసెంబర్ మాసంలో హనుమకొండ బస్టాండ్ ప్రయాణికురాలి బ్యాగులో రహస్యంగా భద్రపర్చిన బంగారు అభరణాలు చోరీ చేసింది. ఇదే రీతిలో నాలుగు రోజు క్రితం మరల హనుమకొండ బస్టాండ్లో బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగ్ నుండి బంగారు అభరణాలు చోరీ చేసింది.ఈ నాలుగు చోరీలపై ప్రత్యేక దృష్టి పెట్టిన హనుమకొండ పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా సూచనల మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు టెక్నాలజీని వినియోగించుకోని నిందితురాలిని గుర్తించి ఆమె కదలికలపై నిఘా పెట్టారు. గురువారం ఉదయం చోరీ సోత్తును అమ్మేందుకు టైలర్ స్ట్రీట్ వెళ్ళుతుండగా పోలీసులను చూసి నిందితురాలు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అనుమానంగా పెట్రోలింగ్ పోలీసులు నిందితురాలి అదుపులోని తీసుకోని తనీఖీ చేయగా చోరీ సోత్తును గుర్తించిన పోలీసులు నిందితురాలి అదుపులోకి తీసుకోని విచారించగా నిందితురాలు పాల్పడిన నేరాలను అంగీకరించింది.నిందితురాలి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్ స్పెక్టర్ సతీష్, క్రైమ్ ఎస్. ఐ కిషోర్, అడ్మిన్ ఎస్. ఐ అశోక్ కుమార్, ఏఏఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు నారాయణ, రహుఫ్, కానిస్టేబుళ్ళు మహేష్, అశోక్, వీరన్న, భాస్కర్ లను ఏసీపి అభినందించారు

## సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలను కంటికి రెప్పల

# సాయిబాబా దేవాలయం

**43 మందిని సర్జరీకి పంపిన దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్**

**సాయిబాబా కమిటీ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం: ఎస్ఐ తాజుద్దీన్**

ఏటూరునాగారం. జనవరి 23మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు గురువారం రోజున సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శంకర కంటి వైద్యశాల హైదరాబాద్ మరియు రాహుల్ ఐ గేర్ సహకారంతో 100 మంది కంటి పరీక్షలు చేసుకోగ 43 మంది సర్జరీ నిమిత్తం హైదరాబాద్ కు ప్రత్యేక వాహనం లో పంపించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో రెండు విడుతలు గా కంటి పరీక్షలు నిర్వహించి 50 మందిని సర్జరీ చేయించడం జరిగింది. ప్రస్తుతం 43 మందికి హైదరాబాదులోని శంకర ఐ హాస్పిటల్ కి ప్రత్యేక వాహనంలో పంపించడం జరిగిందని, సబ్ డివిజన్ పరిధిలో ప్రజలు కంటి సమస్యలతో ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతోనే కంటికి రెప్పలా ప్రతినెల సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో శంకర ఐ



హాస్పిటల్ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రతినెల ఒకరోజు కంటి పరీక్ష నిర్వహించి సర్జరీ ప్రజలు ఏ ఒక్కరు కూడా ఒక్క రూపాయి చెల్లించకూడదని ఉచితంగానే సర్జరీకి చేపిస్తూ కంటి పరీక్షలు హాజరైన ప్రతి ఒక్కరి కూడా భోజన వసతిని కూడా కల్పిస్తున్నామని వారు అన్నారు. ఈ



శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కంటి పరీక్షలు నిర్వహించి సర్జరీ చేపించడం వారందరికీ వెలుగు నింపిన వారయ్యారని, కమిటీ యొక్క సేవలు కూడా గొప్పగా ఉన్నాయని మహిళలు కూడా చేయూతని కల్పిస్తూ మగ్గం బ్యూటిషన్ కోర్స్ కూడా పూర్తి చేసి వారికి ఒక ఆధారం చూపించారని ఈ సందర్భంగా కమిటీ వారిని అభినందించారు. కంటి పరీక్షకు వచ్చిన వారందరికీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ అన్న ప్రసాదాన్ని కూడా అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంకట్రావు, వైస్ చైర్మన్ పర్వతల రాంబాబు, ఆలయ పర్యవేక్షకులు కడివెండి నరసింహ చారి, అటిక సతీష్ ఎగ్గడి జగదీష్, కడివెండి సుగుణ,పెండ్యాల కళ్యాణి, కూనూరు స్రవంతి, పల్ల స్వాతి శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ బృందం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.








# అర్హులైన చివరి లబ్ధిదారు వరకు సంక్షేమ పథకాల అమలు

**ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలు సేకరించి ఎంపిక**

**నిరుపేదల కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం**

**కొత్తపల్లి(బి),చెన్నాపూర్ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే జీఎస్సార్**

రేగొండ/కొత్తపల్లిగోరి,జనవరి 23,మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన చిట్ట చివరి లబ్ధిదారు వరకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఉమ్మడి రేగొండ మండలం కొత్తపల్లి(బి), చెన్నాపూర్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... జనవరి 26వ తేదీ నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ





ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత మూడు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో సొంత స్థలం ఉన్న వారికి ఇస్తున్నట్లు తెలిపారు. తరువాతి దశలో భూమి లేని వారికి ఇస్తామని తెలిపారు. నిరుపేదల కల సాకారం చేయడమే ప్రజప్రభుత్వ లక్ష్యం అన్నారు.అలాగే రాష్ట్రంలో రేషన్ కార్డుల పై ఇస్తున్న దొడ్డు బియ్యం బ్లాక్ మార్కెట్కు తరలుతున్నాయని, ప్రజలందరూ నాణ్యమైన భోజనం చేయాలని త్వరలో ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించబోతున్నట్లు వెల్లడించారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్కార్డు ప్రక్రియ మొదలుపెట్టి అర్హులైన వారందరికి అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్ శ్వేత రావు, ఎంపీడీవో వెంకటేశ్వర రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు,కాంగ్రెస్ ఉమ్మడి మండల అధ్యక్షుడు నరసయ్య, జిల్లా నాయకులు నాయకులు ఉమేష్ గౌడ్,పున్నం రవి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాబీర్ అలీ,మండల నాయకులు పెండేల ఉపేందర్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి, జిల్లా, మండల నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడమే

# ప్రధాని మోడీ లక్ష్యం



### బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు

గణపురం రూరల్ జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య: దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే దేశ ప్రధాని మోడీ లక్ష్యం అని గణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు అన్నారు. గురువారం మండలంలోని దుబ్బపల్లి గ్రామం లొ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి ల పిలుపుతో 'సంవిధాన్ గౌరవ్ అభియాన్' కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నవీన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ॰భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందని రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థల అభివృద్ధితో పాటు పేదలు, అణగారిన వర్గాల,సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుగ్గెట్టి పున్నం చందర్ బూత్ అధ్యక్షులు గాజుల జశ్వంత్, వంశీ, నరేందర్, రాజశేఖర్,రేగళ్ల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే ఆత్మహత్యాయత్నం

### పుకార్లను ఎవరూ కూడా నమ్మవొద్దు

### అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయి

### ఎంపీడీఓ అనిత, తహసీల్దార్ వేణుగోపాల్

కన్నాయిగూడెం, జనవరి 23(మేజర్ న్యూస్ సూర్య): గురువారం రోజున ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో ముందస్తు సమాచారం మేరకు గ్రామపంచాయతీ పరిధిలో ప్రజాపాలనా గ్రామసభను నిర్వహించడం జరిగిందని ఎంపీడీఓ అనిత మరియు తహసీల్దార్ వేణుగోపాల్ పత్రికా ప్రకటనలో తెలిపారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ గ్రామసభలో గ్రామస్తుల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డు వంటి పథకాల లబ్దిదారుల పేర్లను చదివి వినిపిస్తుండగానే కుమ్మరి నాగయ్య తండ్రి బక్కయ్య క్షణికావేశంలో క్రిమిసంహారక మందు తాగడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయంలో నాగయ్య కుటుంబ పరిస్థితుల గురించి విచారణ చేయగా అతని భార్య శాంతి అంగన్వాడీ బడి టీచర్ గా విధులు బుట్టాయిగూడెంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. తనకి వ్యవసాయ భూములు కూడా కల్గి ఉన్నాడని పత్రికా ప్రకటన రూపంలో తెలిపారు. తనకి వ్యవసాయ భూములు కూడా కలిగి ఉన్నాడు కానీ ఇందిరమ్మ నివాస గృహం కావాలని క్షణికావేశంలో పురుగుల మందును త్రాగడం జరిగిందని తెలిపారు.అక్కడే ఉన్న అధికార యంత్రాంగం కూడా మరలా మరలా నాగయ్యను దరఖాస్తు సమర్పించాలని అర్హత ఉంటే మీరు అర్హులు అయితే తప్పకుండా మీకు లబ్ది చేకూరుస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు.

అయినా కూడా కుమ్మరి నాగయ్య ముందుగానే ప్రణాళికా ప్రకారం తన సంచిలో పురుగుల మందు డబ్బాను తీసుకుని, తనకు సంబందించిన పేపర్లను చూపెడుతూ ఆకస్మికంగా మందు డబ్బాను తీసుకుని అధికారులను బెదిరించపోయి ఒక్కసారిగా నోట్లో పోసుకోవడం జరిగిందని వెంటనే గమనించి ఏటూరునాగారం ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. కుమ్మరి నాగయ్య ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన పేద బడుగు బలహీన వర్గాలకు లబ్ది చేకూర్చే (4) పతకాలను చదివి వినిపించగానే గ్రామ సభ చివరి దశలో కార్యక్రమంను ఉద్దేశ్యపూర్వకంగానే గ్రామ సభను తప్పుదోవ పట్టించుట కొరకు పురుగుల మందు తాగడం జరిగిందని స్థానికులు చర్చించుకోవడం జరిగిందని అలాగే తనకు ఎవరో చెప్పినట్టుగా ప్రీ ప్లానింగ్ లా వ్యవహరించడం జరిగిందని తెలిపారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

## జనగామ జిల్లా ఇంఛార్జి గా నాగరాజు




జఫర్ గడ్, జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తిగారం గ్రామానికి చెందిన ఎల్మకంటి నాగరాజును సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జనగామ జిల్లా ఇన్చార్జిగా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఒకటి ప్రకటనలో తెలిపారు. గురువారం హైదరాబాదులో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.వంటి ముదిరాజ్ పాల్గొని ఎల్మ కంటి నాగరాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన సమాచార హక్కు సాధక కమిటీ జనగామ జిల్లా ఇన్చార్జ్ నాగరాజు మాట్లాడుతూ గ్రామ గ్రామాన సమాచార హక్కుచట్టం గురించి ప్రజలకు, మరి ముఖ్యంగా యువకులకు చట్టాల పరంగా అవగాహన కల్పించి, వారిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాగే సమాచారం కోసం దరఖాస్తు పెట్టిన దరఖాస్తుదారుడుకి సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,అలాగే హైకోర్టు,సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాచార హక్కు చట్టం కమిషనర్లను వెంటనే నియమించాలని, సమాచార హక్కు చట్టం కమిషనర్ ఆఫీసులో కమిషనర్ లు లేక కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.ప్రజాపాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని అన్నారు.

### హోమ్ స్టే నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

ఏటూరునాగారం. జనవరి 23.మేజర్ న్యూస్ సూర్య : గ్రామీణ,గిరిజన, పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల విడిది కోసం హోమ్ స్టే నిర్వహణకు పర్యాటక శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ధర్తి ఆబ జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ' అనే పథకంలో భాగంగా పర్యాటక ప్రాంతాలు, గ్రామీణ గిరిజన ప్రాంతాల కు వచ్చే పర్యాటకులకు ఇంటిలోనే తాత్కాలిక నివాస యోగ్యం కల్పించే హోమ్ స్టే కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. వారికి స్థానికంగా నివాసం కల్పించడమే కాకుండా వారికి స్థానిక ఆహారం అందించి పర్యాటక అనుభూతిని కలిగించాలి. పర్యాటక ప్రదేశాలు ఉన్న ట్రైబల్ విలేజ్ లను అభివృద్ధి చేయడంలో భాగంగా హోమ్ స్టే నిర్వహణను ప్రోత్సహిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం విధానాల ప్రకారం తెలంగాణ టూరిజం హోమ్ స్టే ఎస్టాబ్లిష్ మెంట్ సదుపాయాల కొనం ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.పర్యాటకులకు అన్నీ సదుపాయాలతో కనీసం గా ఒక గది మొదలు పది గదుల వరకు స్టే ఇవ్వగలగాలి. హోమ్ స్టే విధి విధానాలు, ఇతరమరిన్ని వివరాల కోసం www.telanganatourism.gov.in అనే వెబ్సైట్ లో, హనుమకొండ కలెక్టరేట్ లోని పర్యాటక శాఖ కార్యాలయంలో లేదా 9866919131 లో సంప్రదించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి తెలిపారు.

# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు చావ రవి

గోవిందరావుపేట, జనవరి 23 (మేజర్ న్యూస్ సూర్య): గత రెండు సంవత్సరాలుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వివిధ పాఠశాలను సందర్శించిన చావ రవి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గత రెండేళ్ళుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, గత మార్చి నుండి రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జిఒ 317 ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఒ, అన్ని మండలాలకు ఎంఈఒ పోస్టులను మంజూరు చేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ఆరేళ్లలో ఆదర్శవంతమైన పనితీరు కనబరిచిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, రాష్ట్ర నాయకులు డి కిరణ్



కుమార్, సృజన్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పొడెం సమ్మయ్య, ఎటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహిపతి సంతోష్, టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ములకాల వెంకటస్వామి, నాయకులు పురుషోత్తమ్, అల్లెం భాస్కర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ స్ఫూర్తిగా చదవాలి

## హెచ్ఎం బండారు నరేందర్



కేసముద్రం,జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య):కల్వల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు గురువారం స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి హెచ్ఎం నరేందర్ మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర సంగ్రామంలో కీలకమైన వ్యక్తి అని,రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి, దేశ విముక్తి గావించడానికి ప్రాణాలను సైతం అర్పించిన త్యాగశీలి అని, పేర్కొన్నారు.దేశ అత్యున్నత సివిల్ సర్వీసెస్ కూడా ఎంపికై, తృణప్రాయంగా త్యజించిన నిస్వార్థ పరుడు అని కొనియాడారు.విద్యార్థులు ధైర్య శీలి సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం బేతి సత్యనారాయణ, తండ సదానందం,వేముల నాగేందర్, మహంకాళి ఏకాంబరం, రాగి బిక్షపతి, వి రాజేంద్ర చారి,ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్ , కడారి రాములు,మార్గం శ్రీనివాస్,కె.పార్వతి,జి. నాగరాజు,ఆవుల లింగయ్య, సీఆర్పీ ఉదయ్,ఆఫీస్ సభార్డినేట్ యు.నవీన్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్సీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 23,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేదలకు రూ11,32,500 పదకొండు లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల రూపాయల విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు గుగులోత్ రవినాయక్, అల్లూరి కిషోర్ వర్మ, బోడ శ్రీను నాయక్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బాదె నాగయ్య, నెహ్రూ నాయక్, గంగాధర్ రెడ్డి, అర్జున్ చౌహన్,కిషన్, బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి గ్రామసభను విజయవంతం చేయండి

## పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ రవీందర్



శాయంపేట, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టపఖంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా నేడు శాయంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగే గ్రామసభలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా వంటి నాలుగు పథకాలకు అర్హులైన ప్రతి పేద కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలందరూ గ్రామ సభలో పాల్గొని అధికారులకు తమ దరఖాస్తులు ఇచ్చి విజయవంతం చేయాలని పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ కోరారు.

# కళావేదిక కు పైకప్పు బహుకరించిన ఎన్ ఆర్ ఐ బొడ్ల సత్యనారాయణ, శారద దంపతులు



కేసముద్రం,జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రముఖ ఎన్ ఆర్ ఐ బొడ్ల సత్య నారాయణ,శారద దంపతులు వారి తల్లిదండ్రులు బొడ్ల రంగనాయకులు, శాంతలక్ష్మి జ్ఞాపకార్థం రూ.3.50 లక్షల విలువ గల కళావేదిక పైకప్పు ను ఇనుప ఫ్రేమ్, రేకులతో కూడినది బహుకరించారు. ఈ సందర్బంగా వారి తరపున ఈ.బి.వి రమణ గుప్తా రిబ్బన్ కత్తిరించి ప్రారంభం చేసి పాఠశాల కు అంకితం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాలలో విజయం సాధించాలని,ఈ వేదిక సాక్షిగా పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమం లలో నిర్భయంగా, ఫలవంతమైన చర్చలు చేయాలన్నారు.జిల్లా సైన్స్ అధికారి బి.అప్పారావు మాట్లాడుతూ సైన్స్ తో పాటుగా సామాజిక శాస్త్రం, సమాజం పట్ల సానుకూల దృక్పథం పెంచుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు బి. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో బాలవికాస కాజీపేట ప్రతినిధి తిరుపతి, ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య,బొల్లెద్దు చందర్, శ్రీనివాస్, కుమారస్వామి, మధు,మదన్మోహన్, యాదగిరి,శ్రీనివాసులు, భద్రాసింగ్, శ్రీవిద్య, నాగయ్య,నిజామియా, శ్రీనివాస్, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు



ప్రజా పాలన-గ్రామసభలో ఎమ్మెల్యే మురళి నాయక్...

కేసముద్రం,జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తున్న దని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మండలంలోని పెనుగొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై అధి కారులు ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభకు ఎమ్మెల్యే మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం గ్రామ సభ నిర్వహించి అభ్యంత రాలు,దరఖాస్తులను స్వీకరించడం జరుగు తుందని,లీస్టులో పేర్లు రాని వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందింప జేస్తమని,కేసముద్రం మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, దన్నసరి పిఏసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షుడు,పిఏసిఎస్ కేసముద్రం వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు,ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి, మార్కెట్ డైరెక్టర్స్ మహమ్మద్ అయూబ్ ఖాన్,కాకి విజయ, పిఏసిఎస్ డైరెక్టర్ ఐలయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు కాలె కట్టయ్య, వేముల శ్రీనివాస్ రెడ్డి, దన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బీఆర్ఎస్ నాయకుడి మృతి





## మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన భారత వాలీబాల్ మాజీ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ మరియు బీఆర్ఎస్ నాయకులు

ఇనుగుర్తి, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొమ్మటి బిక్షం అనారోగ్యంతో గురువారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న భారత వాలీబాల్ మాజీ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ మరియు బీఆర్ఎస్ నాయకులు అతని స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి బీఆర్ఎస్ అధ్యక్షులు బేతమళ్ళ చంద్రయ్య,పిఎసిఎస్ ఛైర్మెన్ దీకొండ వెంకన్న,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు దార్ల రామ్మూర్తి,మామిడి శోభన్, పింగిలి శ్రీనివాస్,గుజ్జునూరి వెంకన్న,గండు నాగన్న,పప్పుల వెంకన్న,తూటి సోమయ్య,గుండెబోయిన కుమార్,తాటికొండ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై విద్యార్థులకు అవగాహన సదస్సు






**మైనర్లు వాహనాలు నడపరాదు.**

**రోడ్డు ప్రమాదాలకు గురికావద్దు.**

**సీఐ క్రాంతి కుమార్**

నడి కూడ జనవరి 23 మేజర్ న్యూస్:రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా నడి కూడ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు ఏర్పాటు చేయగా సీఐ క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులందరూ అందరూ తూచా తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తలకు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు తప్పకుండా సీట్ బెల్ట్ వేసుకోవాలని. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండవలెనని ,రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు గురికావద్దని, అన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల చాలా ప్రాణ నష్టం, ఆస్తి నష్టాలు జరుగుతున్నాయని. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలను నడపరాదని, అతివేగంగా,అజాగ్రత్తగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని దానివల్ల మీకు మరియు ఎదుటి ఎదుటి వాహనదారునికి ప్రాణ నష్టం, వాహనాల డామేజ్ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున అందరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జీవనం సాగించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన నేతాజీ



**స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన నేతాజీ**

**ఎవివి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సంజీవ**

వరంగల్ ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్(సూర్య) ఏ వి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ సంజీవ మాట్లాడుతూ నేతాజీ భారత స్వతంత్రం రావడం కోసం జాతీయ కాంగ్రెస్ లో చేరి శాంతియుతంగా స్వాతంత్రం లభించదని గ్రహించారు. ఇండియన్ నేషనల్ ఆర్మీని ఆజాద్ హింద్ ఫౌజ్ ను సింగపూర్ లో స్థాపించి బ్రిటిష్ వారిపై పోరాటం సాగించారు. ఇందుకోసం మహిళా/ నారి శక్తి ని ఏర్పాటు చేయడం జరిగింది. నేతాజీ అప్పట్లో యువతను మీరు మీ రక్తాన్ని నాకు ఇవ్వండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తా అనే నినాదముతో ఎంతో మందిని స్వతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేసి బ్రిటిష్ వారిని గడగడలాడించిన ప్రజ్ఞాశాలి నేతాజీ అని అన్నారు. ఇండియన్ సివిల్ సర్వీస్ లో ర్యాంకు సాధించి ఉన్నత పోస్టును వదులుకొని స్వతంత్రం కోసం పోరాడిన సుభాష్ చంద్రబోస్ జయంతిని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేతాజీ జీవితం నేటి యువతకు ,ప్రపంచ యువతకు కూడా ఒక ఆదర్శంగా నిలుస్తాడని అన్నారు.సమాజం కోసం,సేవ బాటలో యువత నడవాలని తద్వారా భారతదేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ అనిత ,వై చండీశ్వర్, డాక్టర్ వి శ్రీధర్,డాక్టర్ గోపి, రమ్య, స్వప్న సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాకేత్,చిరంజీవి,నికిత,రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు

# పరాక్రమ దివాస్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



హసన్పర్తి, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య).నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం హసన్పర్తి పట్టణంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బోస్ జయంతి ఉత్సవంలో ముఖ్య అతిథిగా %దీబ్రూ% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహానికి పూలమాల వేసారు.వారు మాట్లాడుతూ.. సుభాష్ చంద్రబోస్ నాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన మహావీరుడు అహింసా మార్గమే కాకుండా పోరాట బలంతో ఎదిరిస్తే మన దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందని ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి జై హింద్ అనే నినాదంతో ముందుకు వెళుతూ భారత దేశ యువకులకు శిక్షణనిస్తూ యుద్ధం చేసిన మహావీరుడు, మహాబలుడు. ఆయన మరణం నేటికి అంతుచిక్కని విషయమే. నేటి యువత బోస్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవనం సాగిస్తూ దేశరక్షణకై ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ శిశు మందిర్ స్కూల్ కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్, రిటైర్డ్ టీచర్ ఆర్ఎస్ఎస్ బండా కాళిదాసు, యువ నాయకులు మేకల హరిశంకర్, మట్టెడ సుమన్, కుంభార్కర్ సాయి, నేతాజీ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నాయకుల సహకారంతో సర్పంచ్ ల**

**బరిలో వీరగాని మల్లేశం**

**ఎమ్మెల్సీ రవీందర్రావు,మాజీ ఎమ్మెల్యే శంకర్**

**నాయకులను కలిసినమల్లేశం.....**





నెల్లికుదురుజనవరి23మేజర్ న్యూస్(సూర్య) రానున్న స్థానిక ఎన్నికలలోనెల్లికుదురు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగాబరిలోనిలవబోతున్నానని గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు,మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ లను మర్యాదపూర్వకంగా కలిసి వారి సలహాలు సూచనలు తీసుకున్నానని వీరగాని మల్లేశం చరవాణిలో తెలిపారు.ఆయన మాట్లాడుతూరిజర్వేషన్ బిసి, జనరల్ ఏదైనా బరిలో పోటీకి దిగుతాననితప్పకుండా గెలిచి ప్రజలఅభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

**మాదిగ రాజకీయ పోరాట సమితి కాజీపేట మండల**

**అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాలేశ్వరం శ్రీకాంత్**

**మాదిగ**



కాజీపేట జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా (ఎం.ఆర్.పి.ఎస్-టి) మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు కాజీపేట ప్రాంతంలోని 47 వ డివిజన్ బాపూజీ నగర్ ప్రాంతానికి చెందిన కాలేశ్వరం శ్రీకాంత్ మాదిగను కాజీపేట మండల అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలస్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ తరఫున వారు డిమాండ్ చేశారు. అనంతరం కాజీపేట మండలం నూతన అధ్యక్షులు కాలేశ్వరం శ్రీకాంత్ మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతి ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ ని బలోపేతానికి కష్టపడి పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల ఉపేందర్ మాదిగ, సిరిపాక కుమార్ మాదిగ, ఇమ్మడి రవి మాదిగ, సిరిపాక ప్రశాంత్ మాదిగ, దుప్పెట మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సుజాత విద్యా నికేతన్ హై స్కూల్లో స్టీల్ బ్యాంక్ ప్రారంభోత్సవం.





హసన్పర్తి, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య). నగర పరిధిలోని 66వ డివిజన్ హసన్పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల యందు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుటకు స్టీల్ బ్యాంక్ ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ చెన్నూరి రూపేష్ ఐపిఎస్ హాజరై ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యావరణహిత కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నియంత్రణకు వాడకాన్ని తగ్గించుటకు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషించేదగ్గ విషయమన్నారు. ప్రకృతి విధ్వంసకర విధానాల వల్ల పర్యావరణం దెబ్బతిని కాలుష్యం పెరిగి మానవ జీవితం ప్రమాదంలో చిక్కుకున్నదని కాబట్టి చెట్లను విరివిగా నాటి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అందుకు ఈ స్టీల్ బ్యాంక్ పాఠశాలలో ఏర్పాటు చాలా వినూతనమైన కార్యక్రమము అని తెలిపినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుతోట శాంతారామ్ కర్ణ గారు మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా అనేక పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చెట్లు నాటడం వాటిని సంరక్షించడం ప్రతి సంవత్సరం 1500 మట్టి వినాయక విగ్రహాలు తయారు చేసి ఉచితంగా పంపిణీ చేయడం పేపర్ కైట్స్, కాలుష్యరైత దీపావళి, హెూలీ, ధరిత్రీ దినోత్సవం, జల సంరక్షణ, ఇంకుడు గుంతల కార్యక్రమాలు మొదలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇద్దరు రాష్ట్రపతులు ఐదుగురు కేంద్ర మంత్రులచే అవార్డులు రాష్ట్ర ప్రభుత్వము అనేక స్వచ్ఛంద సంస్థల ద్వారా సుమారు 60 వేల అవార్డులు రివార్డులు పొందడం జరిగినదన్నారు. ఆరుసార్లు పర్యావరణ మిత్ర అవార్డులు తీసుకున్నటువంటి పాఠశాల మన సుజాత విద్యానికేతనని కేవలం చదువే కాకుండా సామాజిక దృక్పథం కలిగి సమాజ సేవ చేసే విధంగా విద్యార్థులను అవగాహనను కల్పించడం జరుగుతుందని తెలియజేసినారు. ఇక ముందు కూడా అనేక పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ స్టీల్ బ్యాంకు మధ్యతరగతి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చిన్నచిన్న ఫంక్షన్లు కార్యక్రమాలకు సుమారు 300 మందికి ఉపయోగపడే విధంగా స్టీల్ పాత్రలతో దీనిని ఏర్పాటు చేసినామని ఉచితంగా కార్యక్రమాలకు ఇవ్వడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులను కోరినారు. 10వ తరగతి పాఠశాల విద్యార్థులు రూపేష్ ఐపిఎస్ తో ఇంటరాక్షన్ ప్రశ్నలు వేయగా వారు విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరడానికి క్రమబద్ధంగా క్రమ శిక్షణతో చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని తెలిపినారు. అనంతరము పాఠశాల ఆవరణలో మొక్కను నాటడం వారికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, పి. వెంకటేశ్వర్లు, ఈ.ప్రవీణ్ ఏ.వెంకట్, అరుణ సంధ్య, సుచిత్ర, ప్రవళిక సరిత, దేవిక, సుధారాణి, మౌనిక సబిహా, రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయి







తరిగొప్పుల జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని బొత్తలపర్రె, నర్సాపూర్ మాన్సింగ్ తండా పోతారం లో గురువారం రోజున ఆయా గ్రామపంచాయతీ ఆవరణలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభ సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా నాలుగు పథకాలైన కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు %ఴ% ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను గ్రామస్థాయిలో అమలు వాటి గురించి సమావేశం నిర్వహించి చర్చించారు . ఈ సమావేశంలో కొత్త రేషన్ కార్డు జాబితా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , ఇందిరమ్మ ఇండ్ల జాబితా రైతు భరోసా లబ్ధిదారుల పేర్లను గ్రామసభలలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ గౌరవ %వీ=వా% నాగేశ్వరచారి మండల స్పెషల్ ఆఫీసర్ రాణా ప్రతాప్ క్లస్టర్ అధికారి మాలతి తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి మండల గ్రామ స్పెషల్ ఆఫీసర్ శశికళ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ %ూూూ% లింగయ్య , %=×% రవీందర్ పంచాయతీ కార్యదర్శి పి మాధవి , %ూజుూ% ప్రవళిక, గ్రామ పోలీసు అధికారి బాలాజీ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంగన్వాడీ టీచర్స్ , ఆశ వర్కర్లు , మహిళలు, రైతు విభాగం సభ్యులు, గ్రామ యూత్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముచ్చర్ల లో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు.



హసన్పర్తి, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య). గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ లోని ముచ్చెర్లలో గురువారం స్వాతంత్ర సమర యోధుడు ఆజాద్ హిందు ఫౌజ్ స్థాపకుడు తొలి ఇండియన్ ఆర్మీ స్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ గారి 128వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి, భారత యువతకు ఆదర్శంగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు, మల్లేశం, మొట్ల రాజ్ కుమార్ ,వెంకటేష్, రవి కిరణ్, గోపి , భిక్షపతి, రాము , మహేష్, రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లక్ష ఉత్తరాలు..



## మూడు డిమాండ్స్ అమలు పరచాలని దరఖాస్తులు రాసి అంబేద్కర్ ఎదుట ప్రదర్శన..

## ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు..

నడికుడ జనవరి 23 మేజర్ న్యూస్: ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు గురువారం నడికూడ మండలం కౌకొండ గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ మరియు తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, ల రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో 3 డిమాండ్స్ అమలుపర్చాలని దరఖాస్తు రాసి అంబేద్కర్ ఎదుట ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్ మాట్లాడుతూ. భారతదేశ సమస్తాన్ని అదిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అందుకని ఈ ప్రభుత్వం ముందు మూడు డిమాండ్స్ పెట్టడం జరుగుతుంది 1) జనవరి 26 న గణతంత్ర దినోత్సవం రోజు జెండా ఆవిష్కరణ వద్ద భారత రాజ్యాంగం గ్రంథాన్ని ( ఫోటో ) పెట్టాలి. 2) రాజ్యాంగ రూపశిల్పి డా,,అంబేద్కర్ ఫోటో పెట్టాలి మరియు జెండా ఆవిష్కరణ వద్ద రాజ్యాంగ పీఠిక నీ చదివించాలి. 3) తెలంగాణ లో అన్ని ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థల్లో విద్యార్థి రోజు చదివే ప్రతిజ్ఞ స్థానంలో భారత రాజ్యాంగ పీఠిక నీ ప్రతిరోజూ చదవాలని ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీఓ జారీ చేయాలని డిమాండ్స్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఉత్తరాల ఉద్యమం జరుగుతున్న సందర్భంగా కౌకొండ ప్రజలు కూడా దరఖాస్తులు రాసి, లక్ష ఉత్తరాల ఉద్యమంలో భాగస్వాములు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మేకల ప్రవీణ్, గ్రామ అధ్యక్షులు చుక్క సూర్యం, గ్రామ కమిటీ నాయకులు, ఇనగాల దిలీప్, చుక్క జానీ, దొగ్గేల అర్జున్,ప్రశాంత్,విజయ్,పవన్ కళ్యాణ్ సునీల్,సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

### డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్.



హసన్పర్తి, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య).దళిత బహుజన ఫ్రంట్ ఆద్వర్యంలో నవంబర్ 26,2014 నుండి జనవరి 26, 2015 వరకు సుధీర్ఘంగా రెండు నెలల పాటు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో భారత రాజ్యాంగ విలువల ప్రచారోద్యమ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా పనిచేయడం జరుగుతుందన్నారు.ఆ క్రమంలోనే ఈ నెల 25న హసన్‌పర్తి మండలం ఎర్ర గట్టు గుట్ట కళ్యాణ మండపంలో 75 ఏండ్ల భారత రాజ్యాంగ ఉత్సవాలలో భాగంగా భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సు నిర్వహణకు సన్నద్ధమైందన్నారు.ఈ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని, డిబిఎఫ్ ఉద్యమ కార్యకర్తలకు, దళిత, గిరిజన ప్రజా సంఘాల బాధ్యులకు,అంబేద్కర్ వాధులకు డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ పిలుపునిచ్చారు.గురువారం దేవన్నపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అథిదులుగా వరంగల్ యంపి కడియం కావ్య, ఆత్మీయ అథిదులుగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ప్రత్యేక అథిదులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు,పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వినయ బాస్కర్, ప్రధాన వ్యక్తులుగా డిబిఎఫ్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొరివి వినయకుమార్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్,ప్రొఫెసర్స్ మరియు డిబిఎఫ్ రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు ఇసంపల్లి కిరణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు చుంచు సరేష్, నాయకులు సిహెచ్ కుమార్, పోలేపల్లి అయిలయ్య, సుబ్బరాజు, సందేల హరికృష్ణ, కనుకయ్య, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 25న సిపిఐ చలో మానుకోట

### -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



కురవి జనవరి 23,మేజర్ న్యూస్ (సూర్య ): శ్రమజీవుల పార్టీగా ఎన్నో సమరశీల ఉద్యమాలు కొనసాగించిన వందేళ్ల సిపిఐ శతాబ్ది ఉత్సవ సభ కు జనవరి 25 న మానుకోటకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కురవి మండల శివారు సిపిఐ కాలనీలో సిపిఐ శతాబ్ది ఉత్సవ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాటి స్వాతంత్ర పోరాటంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక పోరాటం నిర్వహించిందని ఆయన అన్నారు.పార్టీలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం గళ మెత్తుతూ అణగారిన వర్గాలకు అనేక హక్కులను సాధిస్తూ , రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న వందేళ్ల సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం, మానుకోట తొలి శాసన సభ్యులు తీగల సత్యనారాయణ రావు విగ్రహావిష్కరణకు మహబూబాబాద్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రాంచంద్రు నాయక్, ఎంపి బలరాం నాయక్, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు హాజరవుతున్నందున ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,బుర్ర సమ్మయ్య,కన్నే వెంకన్న, మల్లమ్మ నాగమణి వెంకటమ్మ వెంకన్న సరస్వతి విజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ బాధ్యత యూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి





### -మోటార్ వెహికల్ సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి.23, మేజర్ న్యూస్ (సూర్య ): ప్రతీ ఒక్కరూ బాధ్యత యూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మహబూబాబాద్ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించవలసిన అంశాలైనటువంటి సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించిన ప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ భూక్యా సిరి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



### కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన చిలువేరు రవీందర్

వరంగల్ ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ తూర్పు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిలువేరు రవీందర్ మాట్లాడుతూ యువగలం పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి పార్టీ ని అధికారంలోకి తీసుకువచ్చిన తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుంది అని అన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రత్యేకమైన దృష్టి పెట్టి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి పార్టీని ముందుకు నడుపుతున్న యువ నాయకుడు నారా లోకేష్ బాబు లాంటి గోప్ప నాయకుడి పుట్టినరోజు వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గం లో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.లోకేష్ బాబు ప్రత్యేకమైన చొరవ తీసుకొని తెలంగాణ ప్రాంతంలో పాదయాత్ర చేయాలనికోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తూర్పు నియోజకవర్గ నాయకులు బరిగెల సుధాకర్,దేవేందర్ రాజ్, రాజు,రవి,పిట్ట సత్యనారాయణ,సంపత్ కుమార్, రాజు,సాయి కుమార్,సాంబయ్య, మురళి,పురుషోత్తం, సురేష్,ప్రభాకర్,యేషబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నేల 30న జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావంను విజయవంతం చేయాలి

### ఆరేగంటి నాగరాజు గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి



హసన్పర్తి, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య).కాకతీయ యూనివర్సిటీ లో బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు సుమన్ రాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ విద్యార్థి సంఘం కేయు ఇంచార్జి అరేగంటి నాగరాజు మాట్లాడుతూ.. ఈ నెల 30న ఇందిరా పార్క్ లో బీసీ విద్యార్థుల సమర శంఖారావం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం నికి రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది విద్యార్థుల త్యాగాల ద్వారా బలిదానాల ద్వారా పోరాటాల ద్వారా, కానీ వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఏ వర్గానికి జరగని అన్యాయం విద్యార్థులకే జరుగుతుందని అన్నారు. ఫీజు బకాయిలు ఇవ్వకపోతే చదువు సాగేది ఎట్లా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రెంటికి చెడ్డ రేవడిలా విద్యార్థుల పరిస్థితి ఉన్నది అన్నారు, అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ చేస్తామన్న హామీల మాటేమిటి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించడంతోపాటు, పదివేల ర్యాంకు నిబంధనను ఎత్తివేసి బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయిర్మెంట్ అమలు చేస్తామని, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు స్కాలర్షిప్లు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తామని, పెరిగిన ధరల ప్రకారం ప్రతి సంవత్సరం స్కాలర్షిప్లు, మెస్ చార్జీలు పెంచుతామన్న మాట ఎక్కడికి పోయిందని మండిపడ్డారు. ప్రైవేట్ యూనివర్సిటీలలో కూడా సామాజిక రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పింది కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇంతవరకు అమలు చేయడం లేదని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా దాదాపు 7500 కోట్ల ఫీజు బకాయిలు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. బిసి విద్యార్థులకు 10,000 నిబంధన నెత్తివేసి ఎస్టి మైనార్టీ విద్యార్థుల వల్లే మొత్తం ఫీజు ప్రభుత్వం భరించాలన్నారు.ఫీజులు స్కాలర్షిప్ లు నిధులు ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలని అన్నారు. ఇంటర్ ,డిగ్రీ ,పిజి ఇతర వృత్తి విద్య కోర్సులలో కామన్ ఫీజులు పెంచాలన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలలో కూడా సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే విదేశీ విద్య ఓవర్సీస్ స్కాలర్షిప్ ను మంజూరు సంఖ్య పెంచి. ఓవర్సీస్ నిధులను విడుదల చేయాలన్నారు.బీసీ గురుకులాలకు అదే విధంగా ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్మెట్రిక్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో మరియు సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 10 ఎకరాల్లో పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు గణేష్, నితిన్, సాయి తేజ్, సురేందర్, రవి, రాజేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులకు అందని ద్రాక్షల మారిన పదవులు





సీనియర్ కాంగ్రెస్ నాయకులకు అందని ద్రాక్షల మారిన పదవులు

కాజీపేట జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట నగరం గత కొద్ది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న చోటా, బడా నాయకులు కష్టకాలంలో పార్టీని వీడకుండా అపోజిషన్ పార్టీ ఎన్ని ఒత్తిడిలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ ని వీడకుండా నిలబడిన నాయకులకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అపోజిషన్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వలస నాయకులకే ప్రాధాన్యత ఇస్తుందని, ఇది సరైన పద్ధతి కాదని సీనియర్ నాయకుల లోగోట్టు సమాచారం. ఇందుకు కారణం తెలంగాణ ఉద్యమం తారస్థాయికి చేరినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కేసులకు గురై, జైలు జీవితం అనుభవించిన వారు కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న ప్రేమ అభిమానంతోనే కార్పోరేటర్లుగా గెలిచి కూడా ఇతర పార్టీ లకు పోకుండా సొంత పార్టీని నమ్ముకుని సొంత పైసలు పెట్టుకుని కూడా అభివృద్ధి పనులు చేసిన వారు కూడా కాజీపేట లో ఉన్నారు. కానీ, ఇప్పుడు గడీల పాలనకు స్వస్తి చెప్పి కాంగ్రెస్ ప్రజా పాలనను ఎన్నుకున్న ప్రజలకు కనీస సామాజిక సేవ చేయడానికి అనుభవానికి తగిన పదవులు లేక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ రజాలి సతీమణి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ ఉపమేయర్ పదవికి, 10 సంవత్సరాలుగా 62వ డివిజన్ కార్పొరేటర్ గా ఉన్న జక్కుల రమ రవీందర్ యాదవ్ కు జిల్లా అధ్యక్షులుగా పదవుల పైన కోరుతున్న విషయం తెలిసి కూడా కాంగ్రెస్ అధిష్టానం ఏ విధమైనటువంటి నిర్ణయం తీసుకోవడం పై కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వలస వచ్చిన కాంగ్రెస్ నాయకుల పైన కాకుండా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన నాయకులను గుర్తించి. 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ కి ఉప మేయర్ పదవిని, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కు హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవిని ఇవ్వాలని కాంగ్రెస్ కజీపేట కాంగ్రెస్ పార్టీ గట్టి పట్టు మీద ఉన్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీలో వివిధ టీములు ఉన్నప్పటికీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి అధిష్టానం నాయిని రాజేందర్ రెడ్డి కి బి ఫాం ఇచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇతర నాయకత్వా న్ని వదిలి నాయిని రాజేందర్ రెడ్డి కి మద్దతు తెలిపి ముందు నిలబడి నేడు ఎమ్మెల్యేగా గెలిపించుకున్న వారికి. వారు కోరుకున్నటువంటి పదవులు తప్పనిసరిగా ఇవ్వాలని వినమృతతో కాంగ్రెస్ పార్టీ సీనియర్, జూనియర్ నాయకులు, కార్యకర్తలు అధిష్టానాన్ని కోరుకుంటున్నారు.

## షెడ్యూల్ కులాల ఏ బి సి డి అమలు అయ్యే వరకు

## మాదిగల పోరాటం ఆగదు



కాజీపేట జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలో మాదిగ మహా జనుల వేదికను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వేదిక ముఖ్య ఉద్దేశం కాజీపేట మండలంలోని మాదిగలు అందరూ ఏకమై ఫిబ్రవరి 7న జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతు లు కార్యక్రమానికి మద్దతుకు మరియు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలు అయ్యేవరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఈ వేదిక మీద ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా గబట శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ప్రతి గడప నుండి డబ్బు చేతబట్టి మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతికలు సభకు భారీ ఎత్తున మాదిగ సోదరులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాదిగ యువజన నాయకులు, మేధావులు, విశ్రాంత ఉద్యోగులు, పెయింటింగ్ సంఘాల నాయకులు, తాపీ మేస్త్రి నాయకులు, బొల్లె కుమార్, ఆరూరి సాంబయ్య, కుమ్మరి కోటిలింగం, బస్కే కృష్ణంరాజు (కృష్ణ), కట్కూరి రవికుమార్, మేకల రవి, బస్కే రాజేందర్, బొల్ల వెంకట్, బరిగేల వినయ్, మాచర్ల ప్రభాకర్, ఇమ్మడి రవి, సిరిపాక కుమార్ స్వామి, గబ్బెట ఎల్లేష్, గడ్డం మహేందర్, మారెపాక కట్ట స్వామి, రేణిగుంట్ల రమేష్, బొడ్డు దేవయ్య, బొక్క స్వామి, కాలేశ్వరం శ్రీకాంత్, కాదాశి రామస్వామి, చిట్యాల మహేందర్, మంద శ్రీనివాస్, కుమ్మరి సాంబయ్య, గాదపాక శ్రీకాంత్, గబ్బెట కరుణ్ (సిద్దు), నల్ల వెంకటస్వామి, ఈసంపెల్లి కరుణాకర్, గొర్రె నాగరాజు, బొడ్డు సదా, రామగిరి రామచందర్, బంగారం నవీన్, దుప్పటి మధు, మేకల మల్లికార్జున్, మేకల హరికృష్ణ, పోగుల రాకేష్, మరపాక మైనర్ బాబు, మందాశంకర్, రామగిరి శ్రీనివాస్, రేణిగుంట్ల రవితేజ, కొండ్రా తిరుపతి, గారెపాక రమేష్, మంతెన విక్రం, ఏడెల్లి జోసఫ్, మల్లమారి జంపి, డి శంకర్, ఐలపాక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## తహసిల్దార్ కల్వల సత్యనారాయణ



శాయంపేట, జనవరి 23, మేజర్ మీ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి నిబంధనల ప్రకారం అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తహసిల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. మండలంలోని కాట్రపల్లి, గంగిరేణి గూడెం, ప్రగతి సింగారం, నూర్జహాన్ పల్లి, సూరంపేటలో ప్రారంభమైన ప్రజా పాలన గ్రామ సభల్లో తహసిల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలలో లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో ప్రకటిస్తామని తెలిపారు. అర్హులుగా ఉండి గ్రామ సభలో ప్రకటించే జాబితాలో పేరు లేకుండా ఉన్నటువంటి వారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అన్నారు. అర్హులైన వారు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్క్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నడికుడ పులిగిల్ల గ్రామసభలలో ఘలాట







### అధికారులకు తలనొప్పులుగా మారిన గ్రామసభలు.

### లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు ఉన్నాయంటూ

### అధికారులను నిలదీత

### కాంగ్రెస్ నేతల చేతివాటం ఉందంటూ ప్రజల దుర్భాషలు

నడికుడ జనవరి 23 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలు కాంగ్రెస్ నేత చేతివాటం ప్రదర్శించారని సంబంధిత అధికారులు కాంగ్రెస్ నేతలకు వత్తాసు పలుకుతున్నారని గ్రామ సభలలో గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. గురువారం నడి కూడ మండలం పులిగిల్ల మరియు నడికుడలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికపై గ్రామ స్పెషల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో గ్రామ సభలో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామసభలు ప్రారంభమై అధికారులు లబ్ధిదారుల జాబితా చదవడం ప్రారంభించడంతో సంక్షేమ పథకాల జాబితాలో చాలావరకు అవకతవకలు ఉన్నాయని బలిసిన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఇదంతా కాంగ్రెస్ నేతల చేతివాటం అంటూ గ్రామ సభలోనే గ్రామ ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడుతూ నిలదీశారు. పోలీసులు సర్ది చెప్పిన వినకుండా కాంగ్రెస్ నేతలపై అధికారులపై దుర్భాషలాడారు. రేషన్ కార్డు ఎంపికలో చాలా వరకు కాంగ్రెస్ నేతల హస్తాలు ఉన్నాయని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లో కాంగ్రెస్ నేతలు మరియు అధికారులు నిరుపేదలను గుర్తించకుండా వారికి నచ్చిన బలిసినోడికి సంక్షేమ పథకాల జాబితాలో పేరు నమోదు చేయించడం జరిగిందని ఒక ఇంటి లోనే మూడు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా జాబితాలో పేరు నమోదు చేశారని భూమి ఉన్న వారి పేరు తొలగించాలని అధికారులను నిలదీశారు. నడి కూడ పులిగిల్ల గ్రామాలలో గ్రామసభలు అధికారులకు తలనొప్పిగా మారాయి. అధికారులు గ్రామ ప్రజలకు సర్ది చెప్పి మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని చెప్పిన ససేమిరా అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల మధ్య గ్రామ ప్రజల మధ్య రెండు గ్రామాలలో పెద్దఘలాట జరిగింది. పోలీస్ వారు జోక్యం చేసుకొని గ్రామసభలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా గ్రామ ప్రజలు చూసుకోవాలని శాంతింప పరిచయం జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తాం...

## సుభాష్ చంద్రబోస్ కి నివాళులర్పించిన బీజేపీ పట్టణ అధ్యక్షుడు సందీప్



నర్సంపేట, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణం లో 128వ జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ . ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ భారత దేశ స్వేచ్ఛా, స్వాతంత్ర్య కోసం ఆర్మీని తయారుచేసిన పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్. జననమే తప్ప మరణం లేని మహానేత, పోరాటం అన్నది లేకపోతే సగం జీవితాన్ని కోల్పోయినట్లే, స్వాతంత్ర్యం అంటే బ్రతిమాలి తీసుకునే భిక్ష కాదు పోరాడి సాధించుకునే హక్కంటూ నినదించి బ్రిటిషు వారిని ఎదిరించి నిలబడిన ధీరుడు నేతాజీ సుభాష్ అని,ఆయన స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్ ,నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శి పోనుగోటి రవీంద్ర చారి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చా దయాకర్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్ గౌడ్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, బిజెపి సీనియర్ నాయకులు కాసుల నాగేంద్రబాబు, చేను నరేష్, పిట్ట అశోక్ సోషల్ మీడియా కన్వీనర్ సామల ప్రవీణ్ కుమార్, నర్సంపేట బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## కార్యకర్తలను కాపాడుకోవడానికేనా ఈ సంక్షేమ పథకాలు



శాయంపేట, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య : ప్రజా సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడం కోసమే సంక్షేమ పథకాలను పెట్టారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్నా అప్పటినుండి ఇప్పటివరకు ప్రజా పాలన పేరుతో మండల కేంద్రం నుండి 14194 దరఖాస్తులు తీసుకున్నారని ఇప్పటివరకు ఏ ఒక్క దరఖాస్తుకు కూడా పరిష్కారం చూపలేదని అన్నారు. ఇంటింటి సర్వే పేరుతో ఒకసారి సర్వే చేసి మరోసారి ప్రజా పాలన, గ్రామసభలని చెప్పుకుంటూ ప్రజల వద్ద అప్లికేషన్స్ తీసుకోవడమే తప్ప ప్రజలకు సంక్షేమ పథకాలలో ఎలాంటి లబ్ధి చేకూరలేదని విమర్శించారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలలో పేర్లు నమోదు చేస్తూ వారికే ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నారు తప్ప ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం కార్యకర్తలను కాపాడుకోవడం కోసమే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత వస్తున్నదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసమే సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆక్షేపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, నాయకులు ధైనంపల్లి సుమన్, గ్రామ శాఖ అధ్యక్షుడు గాజ రాజేందర్, అరికెల్ల దేవయ్య, సోషల్ మీడియా శాయంపేట కన్వీనర్ దైనంపల్లి సుమన్, కరణ్ బాబు, కూతాటి రమేష్, గ్రామ కార్యదర్శి ఎండి రాజ్ మహమ్మద్,అరికిల్ల వెంకట్, అర్జల ఆది రెడ్డి,దూదిపాల మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.







## జాబితాలో పేరు రానివారు గ్రామసభలోనే దరఖాస్తు చేసుకోవచ్చు

## ఎంపీడీవో ఆంజనేయులు. తహసిల్దార్ వెంకటభాస్కర్.

పరకాల రూరల్ జనవరి 23 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒకరికి అందజేస్తామని సంక్షేమ పథకాల జాబితాలో పేరు రానంత మాత్రాన ఎవరు అధైర్య పడకూడదని గ్రామ సభలోనే పంచాయతీ కార్యదర్శి కి మీకు కావాల్సిన సంక్షేమ పథకంపై దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించామని ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయడం జరిగిందని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పరకాల తహసిల్దార్ వెంకట భాస్కర్ అన్నారు. గురువారం పరకాల మండలం వెల్లంపల్లి మరియు నాగారం గ్రామాలలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పై గ్రామ స్పెషల్ ఆఫీసర్స్ వేల్లంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు నాగారం తహసిల్దార్ వెంకట భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామసభలలో గ్రామ స్పెషల్ ఆఫీసర్స్ మరియు పలు శాఖల అధికారులు సంక్షేమ పథకాల కు అర్హులైన జాబితాలు చదివి వినిపించడం జరిగింది. జాబితాలో పేరు లేని వారికి గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. గ్రామాలలో జాబితాలో పేరు లేని వారు నూతన దరఖాస్తులు ఇందిరమ్మ రైతు భరోసా కొరకు నాగారం గ్రామంలో 10 వేల్లంపల్లి గ్రామంలో ఎనిమిది ఇందిరమ్మ ఇళ్ల కొరకు నాగారం గ్రామంలో 75 మంది వేల్లంపల్లి గ్రామంలో 100 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు నాగారంలో 50 మంది వేల్లంపల్లి గ్రామంలో 30 మంది నూతన ఆహార భద్రత కార్డు కొరకు నాగారంలో 180 మంది వేల్లంపల్లిలో 132 మంది నూతన దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. అనంతరం స్పెషల్ ఆఫీసర్స్ మాట్లాడుతూజిల్లా కలెక్టర్ సలహాలు సూచనలతో గురువారంతో మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీ లలో గ్రామ సభలు ప్రశాంతంగా ముగిసినట్లు గ్రామ సభ తీర్మానం ప్రకారం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. పరకాల సింగల్ విండో మాజీ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ కట్కూరి దేవేందర్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి. మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్. ఏపీవో ఇందిర. ఆర్ ఐ అశోక్ రెడ్డి . పంచాయతీ కార్యదర్శులు కిరణ్. శ్రీనివాస్. టెక్నికల్ అసిస్టెంట్ సుమలత. నాగరాజు. ఫీల్డ్ అసిస్టెంట్ లు గడ్డం కోమల. రమేష్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు ఏఈఓ కాటంరాజు. పలు శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# పారదర్శకంగా పథకాల అమలు




## ప్రభుత్వ పథకాలు అర్హులకే అందిస్తాం

## ప్రొఫెసర్,ఎమ్మెల్సీ కోదండరాం

భీమదేవరపల్లి, జనవరి 23(మేజర్ న్యూస్ సూర్య):ప్రభుత్వం అమలు చేస్తున్న.. చేయబోతున్న ప్రజా సంక్షేమ పథకాలను నిజమైన అర్హులకే అందిస్తామని, పథకాల అమలు పారదర్శకంగా ఉంటుందని ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాల అమలులో ఆటంకాలు తలెత్తుతున్నాయన్నారు. ఈ పరిస్థితిలో రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో సుమారు 27 లక్షల ఇందిరమ్మ ఇండ్లు అవసరం ఉందని, అది వెంటనే సాధ్యం కాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం సంవత్సరానికి రూ.13 వేల కోట్లు అప్పులకు వడ్డీ చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వ శాఖలు అన్ని అప్పుల పాలు అయ్యాయని, ప్రభుత్వ పథకాలకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డ్యాగల సారయ్య, ఎదులాపురం తిరుపతి, తాళ్లపల్లి మధుకర్ తదితరులు ఉన్నారు.

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





## మేరు కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

నర్సంపేట,జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య ): నర్సంపేట మేరు సంఘం భవనంలో వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా హాజరై వరంగల్ జిల్లా మేరు సంఘం-2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేరు కులస్తులు పేదరికంలో ఉన్నారని,వారికి ప్రభుత్వ పథకాలలో సరైన అవకాశాలు కల్పిస్తామని అన్నారు.నర్సంపేటలో మేరు సంఘం భవనం పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేస్తానని, అలాగే వారికి కుట్టు మిషన్లు ఇప్పించడంతోపాటు, ఇందిరమ్మ ఇండ్ల లో ప్రాధాన్యత ఇచ్చి,స్కూల్ యూనిఫామ్ కుట్టుపని మేరు సంఘాలకు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట టి పి సి సి సభ్యులు పెండెం రామానంద్ ,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు తాళ్ల సంపత్ కుమార్,బోలకొండ రవితేజ, గూడూరు బాలాజీ, కర్నె రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి,జిల్లా ముఖ్య సలహాదారుడు గట్ల నాగేశ్వర్ రావు,నర్సంపేట పట్టణ, మండల మేరు సంఘం అధ్యక్షులు రామగిరి రవికుమార్,ఓడపల్లి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శు లు గట్ల రజనీకాంత్,మొలుగూరి వెంకటేశ్వర్లు,కోశాధికారులు కర్నె రాజ,మాధవి, గట్ల రజిత,గట్ల రేణుక,వోడపల్లి స్రవంతి,గంగాపురం వనజ,రామగిరి మంజుల,ధనలక్ష్మి,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు.

## నివాళులు అర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్





నర్సంపేట జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణం 21 డివిజన్ లో 128 వ జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతు భారత దేశ స్వేచ్ఛ స్వాతంత్ర సమరంలో సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం సిద్ధిస్తుందని చెప్పిన పోరాటయోధుడు సుభాష్ చంద్రబోస్. భారత స్వాతంత్రం కోసం నేతాజీ చేసిన పోరాటం త్యాగం అసమానం ఆజాద్ హింద్ ఫౌజ్ భారత స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సొసైటీ చైర్మన్ గుజ్జుల మాధవరెడ్డి, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవి, 21 డివిజన్ కౌన్సిలర్ ములకల వినోద సాంబయ్య, మాజీ సర్పంచ్ నల్లా మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అజ్మీరా శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మసూద్ పాషా, ఆడెపు రమాదేవి, 21 డివిజన్ అధ్యక్షుడు రామగోని శ్రీనివాస్, ఎర్ర జగన్మోహన్ రెడ్డి ,పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయికిరణ్ పటేల్, పాలాయి అభినవ్ పటేల్ ,పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## చెప్యాల ప్రభాకర్ సంస్మరణ సభ

## హాజరైన ఎమ్మెల్సీ కోదండరాం




భీమదేవరపల్లి, జనవరి 23(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ సంస్మరణ సభకు ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరాం గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ తో తనకు ఉన్న అనుభవాలను స్మరించుకున్నారు. ప్రభాకర్ చేసిన ఉద్యమాలను, బహుజనులకు ఆయన చేసిన సేవలను ఒక పుస్తకంగా రాయాలని జేఏసీ నాయకులకు సూచించారు. ప్రతి యేడు ఒక రోజున ప్రభాకర్ ఉద్యమాలను, పోరాటాలను స్మరించుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో ప్రభాకర్ కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజా ఉద్యమకారున్ని కోల్పోవడం బాధాకరమని, తన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఇందులో మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, కొలుగూరి రాజు, ఎదులాపురం తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గూడు లేని నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...!!






## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై అప్లికేషన్లు స్వీకరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది. ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం. గ్యాస్ సిలిండర్లు 500లకే ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు ఇస్తాము

## అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలి- నాయిని రాజేందర్



కాజీపేట జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని 62వ డివిజన్ కాజీపేట మండలం సోమిడి ప్రాంతంలో గల మున్సిపల్ కమ్యూనిటీ హాల్ లో 62వ డివిజన్ కార్పొరేటర్ చెక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో వార్డు సభను ఏర్పాటు చేయడమైనది. ఈ వార్డు సభకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి సాధాణంగా సభలోకి ఆహ్వానించడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి నాలుగు పథకాలను అమలు చేయబోతుంది. ఈ పథకాల వివరాలు డివిజన్ లో ప్రజలకు తెలియచేసి మీ అభిప్రాయాలను సేకరించడానికి ఈ వార్డ్ సభను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం దగ్గర ఉన్న వివరాల ఆధారంగా రేషన్ కార్డ్ లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడం జరుగుతుంది. ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని స్వీకరించి అధికారులు పరిశీలిస్తారు. ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారు. ఇల్లు కట్టుకునేందుకు స్థలం ఉన్న వారికి ఒక జాబితాగా స్థలం లేని వారిది రెండవ జాబిత తయారు చేయడం జరుగుతుంది. ప్రజాపాలనాలో దరఖాస్తు చేయని వారు, చేసిన కూడా ఈ జాబితాలో పేరు లేని వారు మున్సిపాల కార్యాలయంలో మల్ల దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. అర్హులైనందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా రేషన్ కార్డ్ లపై నిర్వహిస్తున్న వార్డ్ సభలను సదివినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షుడు పలడుగుల ఆంజనేయులు, సీనియర్ నాయకులు నాగపురి లలితమ్మ, ఎం.వి రాజు, బాబు రావు, సుదీర్, బి.రామ్ కి, బి. ప్రేమ చందర్, ప్రకాష్ రెడ్డి, లింగా రెడ్డి అధికారులు డి.సి. రవీందర్, తహసిల్దార్ భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ఎమ్మెల్యేలు పాత్రికేయులకు సహాయం చెయ్యాలి-చిల్ల నిరంజన్ దంతాలపల్లిప్రెస్ క్లబ్ అధ్యక్షులు



దంతాలపల్లి జనవరి23/(సూర్య న్యూస్): ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న జర్నలిస్ట్ లందరికీ పెద్దమనుసుతో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మండల తహసిల్దార్ ఎంపీడీవో వివిధ అధికారులు సహకరించాలని దంతాలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్ కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కుంటూ, ప్రభుత్వానికి, ప్రజలకు మద్య వారధిగా ఉంటూ.., మండలాల్లో విలేకరులుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లు ఆ..మండలంలోని వేరు.., వేరు గ్రామాలకు చెందినవారై ఉంటారని, ఏ..గ్రామంలోనైనా ఒక్కరిద్దరు జర్నలిస్ట్ ల కన్నా ఎక్కువగా ఉండరన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇండ్లలో ఒకటి, రెండుగృహాలను జర్నలిస్ట్ లకు అందజేయడం ప్రజాప్రతినిధులకు, అధికారులకు పెద్ద సమస్య కూడా కాదని చిల్ల నిరంజన్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి స్వంత గ్రామాల్లో జర్నలిస్ట్ లు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి ఖచ్చితంగా మంజ

## ప్రజాపాలన గ్రామసభ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ వేములపల్లి గ్రామ శాఖా అధ్యక్షులు గుండగాని సైదులు



దంతాలపల్లిజనవరి23(సూర్య మేజర్ న్యూస్) నేడుఉదయం వేములపల్లి,దొనకొండ పలుగ్రామాల్లో 10:00 నుండి సాయంత్రం 2:00 గంటల వరకు రైతు భరోసా, ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికపై ప్రజాపాలన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ వేములపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గుండగాని సైదులు తెలియజేశారు ఈ కార్యక్రమానికి మండలాధికారులు, మండల నాయకులు హాజరుకానున్నారు. కావున ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు,బి ఎల్ ఓ లు గ్రామ యూత్ అధ్యక్షులు, యూత్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు గ్రామసభలో పాల్గొని ప్రజల దరఖాస్తులను ప్రభుత్వం అధికారులకు ఇవ్వగలరని కోరుకుంటున్నామని అన్నారు,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## పెద్దమ్మ తల్లి విగ్రహం చోరీ

**నాలుగు నెలల క్రితం నిర్మాణంలో బయటపడ్డ విగ్రహం**

**పూజల కోసం తాత్కాలిక షెడ్డు నిర్మించిన స్థానికులు**

**గత అర్ధరాత్రి మాయమైన పెద్దమ్మ తల్లి విగ్రహం**

**విగ్రహం చోరీ పై పలు అనుమానాలు**





వరంగల్ ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్ సూర్యవరంగల్ ములుగు రైడ్డు వద్ద నాలుగు నెలల క్రితం జిల్లా పరిశ్రమలకు సంబంధించిన స్థల తవ్వకాల్లో పెద్దమ్మ తల్లి విగ్రహం బయట పడింది.విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు హిందూ సంఘాలు తాత్కాలిక షెడ్డు నిర్మాణం చేసి నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రోజులాగే గురువారం పూజలు నిర్వహించడానికి వచ్చిన బక్తులకు అమ్మవారి విగ్రహం కనబడ లేకపోయే సరికి ఒక్కసారిగా ఆశ్చర్య పోయారు. స్థానికులు భక్తులు గత అర్ధరాత్రి పెద్దమ్మ తల్లి విగ్రహం చోరీకి గురైనట్టు నిర్ధారించు కున్నారు. స్థానికులు భక్తులు హిందూ సంఘాల నాయకులు కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్టు తెలిపారు. అమ్మవారి విగ్రహం చోరీకి పాల్పడడం బంక్ నిర్మాణం చేస్తున్న యాజమాన్యం పననే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మనోభవాలను దెబ్బ తీసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరిగి అమ్మవారి పునః ప్రతిష్ట చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో అమ్మవారి విగ్రహం మాయం చేసిన కారకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తీవ్రమైన పరిణామాలు ఎదురు కోవాల్సి వస్తుందని భక్తులు, స్థానిక ప్రజలు హెచ్చరించారు.

## ఆర్థిక సహాయం అందజేత



మహబూబాబాద్ ప్రతినిధి జనవరి 23,మేజర్ న్యూస్ (సూర్య ):ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలానికి చెందిన బర్మావత్ మోతి కుమార్ మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించుటకు తనకుఆర్థిక సహాయం అందించాలని సత్యవతి రాథోడ్ కు విన్నవించగా స్పందించిన సత్యవతి రాథోడ్ మోతి కుమార్ కు ఆర్థిక సహాయం అందజేశారు.

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




**లిస్టులో పేర్లు రాలేదని ఆందోళన చెందవద్దు**

**దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.**

**గత పదేళ్లలో నియోజకవర్గంలో విచ్చలవిడిగా అవినీతి జరిగింది**

**దళిత బంధు తోపాటు అనేక పథకాలు అమ్ముకుని ప్రజల దగ్గర నుండి డబ్బులు దండుకున్నారు.**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



ధర్మసాగర్ జనవరి 23 (మేజర్ న్యూస్) నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు.ధర్మసాగర్ మండలం, క్యాతంపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలుదేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 26 నుండి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంతో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. . రేషన్ కార్డు లేనివారికి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా కింద రైతుకు పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లిస్టులో పేర్లు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఈ పథకాలు అమలు జరుగుతుందని, నిరుపేదలపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటునే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. కావాలనే కొంతమంది ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మొద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిపక్ష నాయకులు ఆహ్వానించలేకపోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. ఒక్క ఏడాది కాలంలోనే 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని అన్నారు. గత 30 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలు ఆశీర్వాదంతో తాను రాజకీయాల్లో ఉన్నాని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ఆశించిన విధంగా నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తానాని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఒక్క ఏడాది పాలనలోనే 750 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చానాని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి కడియం శ్రీహరి మార్క్ చూపిస్తానని స్పష్టం చేశారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా నిజాయితీగా పనిచేస్తూ ప్రజలకు మరిన్ని సేవలందిస్తానని వెల్లడించారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో విచ్చలవిడిగా అవినీతి జరిగిందని, దళిత బంధు తోపాటు అనేక పథకాలు అమ్ముకుని ప్రజల వద్ద డబ్బులు దండుకున్నారని విమర్శించారు. కడియం శ్రీహరి పాలనలో ప్రజలు గొప్పగా గర్వంగా చెప్పుకునే విధంగా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్, క్యాతంపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో జి సదానందం,, ఎంపీడీవో కే అనిల్ కుమార్, ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.తాను ఎమ్మెల్యేగా, తన కూతురు కావ్యను ఎంపీగా గెలిపించడంలో నారాయణగిరి ప్రజలు తన వైపు ఉండడాన్ని ఎప్పుడు మర్చిపోలేనని అన్నారు. అలాంటి గ్రామంలో ప్రజా సమస్యలను తీర్చడానికి తాను ఈరోజు గ్రామానికి వచ్చానని అన్నారు..ప్రజా పాలన గ్రామసభలను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి నారాయణగిరి గ్రామంలో వీధివీధిన తిరిగారు. ముప్పారం లోని పెద్ద చెరువు నీటిని నారాయణ గిరి చెరువు నింపడానికై గతంలో నిర్మించిన కట్టుకాల్వను అధికారులు, ప్రజలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కట్టుకోవాలని నిర్మాణానికి కనీసం కోటి రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని అన్నారు. నారాయణగిరి గ్రామానికి సాగునీరు అందించడానికి తన వంతు కృషి చేసి రైతుల పక్షాన నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ సభల్లో కొంతమంది గలిబిలి సృష్టించాలని చూస్తున్నారని వాడకొక్కరూ అక్కడ ఇక్కడ ఇలాంటి వారు ఉంటారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. గ్రామంలో అభివృద్ధి చేస్తున్న వ్యక్తులను విమర్శించడం సరికాదని గ్రామ అభివృద్ధికై కాస్త కోస్తా పాటుపడుతున్న వారిని ప్రేరేపించి గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుకువెళ్లాలని కడియం శ్రీహరి కోరారు. గ్రామానికి రావలసిన ప్రజా సంక్షేమ పథకాలు మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా అధికారులు మాత్రమే పరిశీలించాలన్న ప్రజా డిమాండ్ మేరకు అలాగే కొనసాగిస్తామని అన్నారు. ప్రజలకు ఏది మేలు అది ప్రజా పాలకులకు తెలుసని అన్నారు. గ్రామంలో గత పది సంవత్సరాలు నుండి నేటి వరకు పక్కా గృహాలు ప్రభుత్వపరంగా మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నారని వారిలో నిరుపేదలు పేదలు మధ్యతరగతివారిగా విభజించి తొలుత నిరుపేదలకే మంజూరు చేస్తామని దశలవారీగా అందరికీ పక్కా గృహాలు అందిస్తామన్నారు. ఈ దరఖాస్తులు చేసుకుంటున్న వారందరూ చివరి రోజు అంటే లేదని దరఖాస్తులకు సమయం ఉందని ప్రభుత్వం ద్వారా ఇది నిరంతరంగా కొనసాగించబడుతుందని ఆయన అన్నారు. నారాయణగిరి గ్రామంలో గ్రూపు తాగాలున్నాయన్ని అన్నమాట వాస్తవం కాదని అక్కడెక్కడో విమర్శించేవారు ఉంటారని అన్నారు. నారాయణగిరి గ్రామానికి చెందిన కట్టు కాలువ నిర్మాణం, ముదిరాజులకు కమ్యూనిటీ హాల్, మహిళా కమ్యూనిటీ హాలు, ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణాలపై త్వరలో నిధులు మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో అనేక ప్రాంతాలకు నేటికీ సిసి రోడ్లు లేవని సిసి రోడ్ల నిర్మాణం పై ప్రత్యేక చూపిస్తానని కడియం శ్రీహరి నారాయణగిరి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు.



కొత్తగూడ జనవరి 23 (మేజర్ న్యూస్ (సూర్య) వచ్చే 76 వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని దొరవారివేంపల్లి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు,ఆటలపోటీలను నిర్వహించారు.కబడ్డీ, కోకో, కుర్చీ, పరుగు పందెం తదితర ఆటలు ఆడించారు. వీరికీ ఈ ఆటలు ఆడటం వలన మానసికవికాసం అభివృద్ధి చెంది పిల్లలు ఆనందం తో ఉండుటకు అలవాటుపడతారు.భౌతికంగాకూడ ఎదగడం జ్ఞాపకశక్తిని పందుతారని ఉపాధ్యాయులు ఈ మేరకు పేర్కొన్నారు. జాతీయ పండుగలప్పుడు ఆటలపోటీలు నిర్వహించడం వల్లదేశభక్తి, జాతీయభావన విద్యార్థులకు అలవడుతుంది. కనుకపాఠశాలలో విద్యతో వికాసం అవసరం అందుకోసం ఇలాంటి కార్యక్రమం ప్రతీ ఏడాది ఏర్పాటు చేయడం జరుగుతుందనిప్రధానఆచార్యులు, ఉపాధ్యాయబృందం పేర్కొన్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణపాక కృష్ణ, ఉపాధ్యాయులు అండెం కృష్ణారెడ్డి గారు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరినికాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది

### పిఏసిఏస్ డైరెక్టర్ మంగీలాల్





నెల్లికుదురు జనవరి 23 మేజర్ న్యూస్(సూర్య) అర్హులైన ప్రతిఒక్కరిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని పిఏసిఏస్ డైరెక్టర్ మంగీలాల్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని హనుమాన్ నగర్ తండా, నల్లగుట్ట తండా,బంజర,రామన్నగూడెం, బోటిమిది తండాగ్రామా లలోఅధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించారు.అనంతరం లింగ్యానాయక్ తో కలిసి మంగీలాల్ మాట్లాడుతూ ప్రభుత్వచేపట్టిన సర్వే జాబితాలోవచ్చిన పేర్లలో మీ పేరు లేదని ఎవరు అధైర్య పడవద్దుఅనిగ్రామ పంచాయతీలలో హెల్ప్ డెస్క్ తోతిరిగిదరఖాస్తు చేసుకోవాలని అర్హులైన వారందరికీ పథకాలలో స్థానం ఎక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో బాలరాజు,ఎంపీ ఓ పద్మ,ఎఒ యాస్మిన్,పంచాయతీ కార్యదర్శులు ఉమేష్,కళ్యాన్,సునిత ,అశోక్ ,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# గ్రామ సభల్లో దద్దరిల్లిన ప్రజలు





## సంక్షేమ పథకాలు బీద, బక్క, బలహీన వర్గాల ప్రజలకు అందజేయాలి

### అధికారులపై ఆగ్రహం వ్యక్తం బిఆర్ఎస్ నాయకులు.

నర్సింహులపేట,జనవరి23 సూర్య మేజర్ న్యూస్. గ్రామ సభల్లో దద్దరిల్లిన ప్రజలు, ప్రజా సంక్షేమ పథకాలు బీద, బక్క, బలహీన వర్గాలకు అందజేయాలి, బిఆర్ఎస్ నాయకులు. మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులు పేరు నమోదు కాని వివరాలను మరియు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు అధికారులు,ప్రజల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో అర్హులకు కాకుండా సంక్షేమ పథకాలు అనర్హులకు అందజేశారని గ్రామస్తులు నిలదీశారు.దీంతో అధికారుల దగ్గరకు సరైన సమాధానం లేకపోవడంతో చర్చనీయంగా మారింది.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరగలేదని గొడవకు దిగిన వంతటపల, ముంగిమడుగు గ్రామ ప్రజలు గవర్నమెంట్ జాబ్ ఉన్నవారికి కొత్త రేషన్ కార్డులు ప్రకటించడం, భూమి ఉన్నవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించడం పై బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం చేశారు. కాంగ్రెస్ నాయకులు కలుగజేసుకొని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసేలా చూడాలని ప్రభుత్వాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీ మాధవి, ఎంపీఓ కిన్నెర యాదయ్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఏఈఓ లు కళ్యాణి, బాబు,వివిధ గ్రామాల కారోబార్లు, కాంగ్రెస్ పార్టీ వంతడపల గ్రామ అధ్యక్షులు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలిషాల యాకన్న, టిఆర్ఎస్ నాయకులు బద్రు, బాలు, వెంకన్న, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు






పర్వతగిరి.జనవరి23(మేజర్ న్యూస్ సూర్య)పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామం నందు మండల పరిధి లోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) 60 చెక్కులు సుమారు 18లక్షల 14వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు...అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూపేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తాను అని సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు...

ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా లాంటి పథకాలు ఇప్పిస్తామని డబ్బులు అడిగితే నా దృష్టికి తీసుకొని రండి తక్షణమే చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకుంటానని బహిరంగంగా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, వివిధ గ్రామ పార్టీల నాయకులు, కార్యకర్తలు %ం% సీనియర్ నాయకులు రతన్ రావు, సునీల్ రావు, కుమార్ రావు, లచ్చా నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసని సువార్త, మాజీ ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, సావిత్రి తో మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## ఏబివీపి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

వర్ధన్నపేట.జనవరి23(మేజర్ న్యూస్ సూర్య)అఖిల భారతియ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఇల్లండ గ్రామంలో ఏబీవీపీ వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గ్రామ పెద్దలతో ఏబీవీపీ కార్యకర్తలు కోవ్వత్తులతో నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్ మాట్లాడుతూ విద్యార్థులదరూ కూడా మహనీయులను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని మీరు మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వతంత్రాన్ని ఇస్తున్న మహానీయుడు చంద్రబోస్ యువత అందరూ కూడా వారిని ఆదర్శంగా తీసుకుని వెళ్లాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ప్రశాంత్, అరుణ్,జశ్వంత్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్





**-ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్**

**-ముఖ్యఅతిధులకు ఘన స్వాగతం పలికిన జిల్లా పోలీసులు**

**-ఓవరాల్ చాంపియన్ గా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ సాయుధ బలగాల జట్టు**

**-గెలుపొందిన క్రీడాకారులకు బహమతుల ప్రధానం**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 23,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీస్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2025 గురువారం సాయంత్రంఉత్సాహవంతమైన, ఆహ్లాదకరమైన సందడి వాతావరణంలో ఘనంగా ముగిసింది. మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు వేడుకలకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా విశిష్ట అతిధులు గా డి ఎఫ్ ఓ విశాల్ ,అడిషనల్ కలెక్టర్ లెనిన్ టోప్స్ హాజరయ్యారు. జిల్లా సాయుధ బలగాల టీం, ఆల్ వింగ్స్ హెడ్ క్వార్టర్స్ టీం ఫైనల్ టాగ్ ఆఫ్ వార్ పోటీలను ఆసక్తిగా తిలకించారు. టాగ్ ఆఫ్ వార్ ఫైనల్ లో సాయుధ టీం విజయం సాధించారు. అనంతరం పోలీసు క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ కు ప్రతీకగా సూచించే పోలీస్ క్రీడ పతకాన్ని క్రీడాకారులు అందించారు. పోలీస్ స్పోర్ట్స్ మీట్లో విజేతలుగా నిలిచిన విజేతలకు, జట్లకు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు అందజేశారు.

మానసిక దృఢత్వం కలిగి వుండటం పోలీసు సిబ్బందికి చాలా కీలకం కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మారుతున్న పరిస్థితులలో పోలీసింగ్ అనేది చాలా సవాల్ తో కూడినదని అలాంటి చాలెంజ్ లను సమర్థవంతంగా ఎదుర్కోనిప్రజలకు మెరుగైన సేవలు అందిచాలంటే శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం కలిగి వుండటం పోలీసు సిబ్బందికి చాలా కీలకమని అన్నారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ సారథ్యంలో పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 పండుగ వాతావరణంల కొనసాగిందని దానికి తాను ముఖ్య అతిధిగా రావడం చాలా ఆనందం గా ఉందన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో క్రీడా స్ఫూర్తిని కల్పించేందుకు స్పోర్ట్స్ మీట్

ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ పోలీసులకు మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో క్రీడా స్ఫూర్తిని కల్పించేందుకు స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించినట్లు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని, తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారని అన్నారు.క్రీడలు విజయవంతంగా నిర్వహించడం లో కృషి చేసిన పోలీసు అధికారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు, పోలీసు అధికారులను అభినందించారు. ఈ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, టగఫ్ వార్, క్రికెట్, షటిల్ బాట్మింటన్, షాట్పుట్, డిస్కస్త్రో, హైజంప్, లాంగ్జింప్, రన్నింగ్ 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, 1500 మీటర్స్, 4ఐ100 మీటర్స్ రిలే, 4ఐ400 మీటర్స్ రిలే తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మహిళా పోలీస్ లు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొవడం జరిగిందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ అన్నారు.ఈ కార్యక్రమం లో డి ఎస్పీ లు, సి ఐ లు, ఎస్సై లు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని సన్మానించిన మాజీ జాతీయ హాకీ క్రీడాకారులు....

**సహచర హాకీ క్రీడాకారులతో కలిసి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే నాగరాజు**



వర్ధన్నపేట.జనవరి23(మేజర్ న్యూస్ సూర్య) సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు మాజీ జాతీయ హాకీ క్రిడాకారులు సహచర జాతీయ హాకీ క్రీడాకారుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభా సందర్భంగా పూలమాల వేసి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాజీ జాతీయ హాకీ క్రీడాకారులను శాలువాతో సత్కరించి హాకీ ఆట ఆడే రోజుల్లో తీపి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ హాకీ క్రీడాకారులు మాజీ మజర్ ఉద్దీన్, మొహమ్మద్ సికందర్ ఖాన్, మొహమ్మద్ అబ్దుల్ అలీ, ఉస్మాన్, కేఆర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు